కొమ్ము శ్రీనివాస్ 9666 023180, 8096 660656

తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం








సంపుటి :03, సంచిక :13 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శనివారం ఏప్రిల్ 26, 2025, పేజీలు -12, వెల -5/-

%Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur


## సిఎం రేవంత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట



**హైదరాబాద్,ఏప్రిల్25(తెలుగు వెలుగు):**సిఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. నాంపల్లి ఎక్సైజ్ కోర్టులో కేసు విచారణకు వ్యక్తిగత హాజరు హాజరు నుంచి రేవంత్‌రెడ్డికి న్యాయస్థానం మినహాయింపు నిచ్చింది. ఈ కేసులో రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా హాజరు కావాలని నాంపల్లి ఎక్సైజ్ కోర్టు గతంలో ఆదేశాలు జారీ చేసింది. అయితే, ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డికి అధికారిక కార్యక్రమాల వల్ల కోర్టుకు హాజరు కావడం సాధ్యం కాదని ఆయన తరఫు న్యాయవాదులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు, రేవంత్ రెడ్డికి వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపునిస్తూ తీర్పు వెలువరించింది. ఈ తీర్పుతో రేవంత్ రెడ్డికి కొంత ఊరట లభించినట్లు యింది. అయితే, ఈ కేసులో న్యాయస్థానం తదుపరి విచారణను కొనసాగిం చనుంది. ఈ వివాదం 2024 మే 5న కొత్తగూడెంలో జరిగిన వివరాలు 2లో



## పాక్ పౌరుల జాబితా పంపండి

- ☛రాష్ట్రాల సిఎంలకు అమిత్ షా ఆదేశం
- ☛అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు

**న్యూఢిల్లీ,ఏప్రిల్25(తెలుగు వెలుగు):** ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల తో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో వివరాలు 2లో

## కేసీఆర్ తెలంగాణ జాతిపిత పాటను విడుదల చేసిన కేటీఆర్





## దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

- ☛ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం
- ☛శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్

**శ్రీనగర్,ఏప్రిల్25(తెలుగు వెలుగు):** పహల్‌గామ్ ఉగ్రదాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్ వివరాలు 2లో

## నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

- ☛సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి





## సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి నోటీసుల జారీ

- నిరాకరించిన ఢిల్లీ కోర్టు

## ఇస్రో శాస్త్రవేత్త కస్తూరి రంగన్ కన్నుమూత



**బెంగళూరు,ఏప్రిల్25(తెలుగు వెలుగు):** ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూరులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రంగన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మించారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదాబాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు. 1990 నుంచి 1994 వరకూ ఆయన యూఆర్ఎసి డైరెక్టర్‌గా పని చేశారు. 1994 నుంచి 2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు- భారతీయ అంతరీక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్‌గా సేవలు అందించారు. జెఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. వివరాలు 2లో

## ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

- ☛మద్దతు ధరలు రాక దళారులను ఆశ్రయిస్తున్న రైతులు
- ☛వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హరీష్ రావు



**సిద్దిపేట,ఏప్రిల్25(తెలుగు వెలుగు):**వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట వంటి జిల్లాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేయకపోవడం వల్ల రైతులు దళారులకు అమ్ముకుంటున్నారని వివరాలు 2లో



## పాక్ పౌరులు తోణం దేశం విడిచి వెళ్లాలి

- ప్రకటన విడుదల చేసిన డిజిపి

## జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

- వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు
- బిఆర్ఎస్ రైతులకు క్షమాపణలు చెప్పాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,25(తెలుగు వెలుగు):** రైతులకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టుపై అధ్యయనం చేస్తామన్నారు. వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కట్టారని ప్రశ్నిస్తూ.. కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమా ర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టు రావడంతో బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నేషనల్ వివరాలు 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# సిఎం రేవంత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

'జన జాతర' సభలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో మొదలైంది. తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్లను రద్దు చేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై బిజెపి నేతలు తీవ్రంగా స్పందించారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టులో రేవంత్ రెడ్డిపై ఫిర్యా దు చేశారు. కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్లుగా నకిలీ వీడియోను సృష్టించి, దానిని సోషల్ మీడియాలో షేర్ చేశారని ఆయన ఆరోపించారు. ఈ ఫిర్యాదుపై రేవంత్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు విచారించింది. ఈ విచారణను జూన్ 12వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు న్యాయస్థానం వెల్లడించింది. దీంతో రేవంత్‌రెడ్డికి తాత్కాలికంగా ఊరట లభించింది.

# కేసీఆర్ తెలంగాణ జాతిపిత పాటను విడుదల చేసిన కేటీఆర్



**హైదరాబాద్,ఏప్రిల్25(తెలుగు వెలుగు):** కేసీఆర్ తెలంగాణ జాతి పిత పాటను మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌తో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బంజారాహిల్స్ నందినగర్‌లోని తన నివాసంలో విడుదల చేశారు. ఈ పాటను మానుకోట ప్రసాద్ రచించగా, గానం సాకేత్ అందించారు. ఈ పాటకు స్వరాలు మిథున్ కూర్చారు. డీవోపిగా అజయ్ కొడం కొనసాగగా.. దీనికి సహకారం మద్దెల సందీప్ అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దయాకర్‌రెడ్డి, నేవూరి ధర్మేందర్‌రెడ్డి, పల్లా ప్రవీణ్‌రెడ్డి, వల్లమల్ల కృష్ణ, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల సతీష్, కల్లెట్లపల్లి శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రో శాస్త్రవేత్త కస్తూరి రంగన్ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

2003-2009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. దీంతో పాటు- మోదీ సర్కార్ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా రంగన్ పని చేశారు. ఇస్రో శాస్త్రవేత్త నంబీ నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చినప్పుడు ఇస్రో ఛైర్మన్‌గా ఉంది కస్తూరి రంగనే. 1969లో ఆయన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచినట్లు- కుటుంబసభ్యులు వెల్లడించారు. కస్తూరిరంగన్ 1990-1994 వరకు యూఆర్ఎసీ డైరెక్టర్‌గా పనిచేశారు. అనంతరం ఆయన 9 ఏళ్లపాటు- (1994-2003) ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన హయాంలో ఇస్రో తొలి లూనార్ మిషన్‌కు అడుగులు పడ్డాయి. జేఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-09 మధ్య రాజ్యసభ సభ్యుడిగానూ ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. అలాగే, 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు డైరెక్టర్‌గా పనిచేశారు.

# సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి నోటీసుల జారీ

### - నిరాకరించిన ఢిల్లీ కోర్టు

**న్యూఢిల్లీ, ఏప్రిల్25(తెలుగు వెలుగు):** 'నేషనల్ హెరాల్డ్ ' మనీ లాండరింగ్ కేసులో కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తదితరులకు నోటీసులు జారీచేసేందుకు ఢిల్లీ కోర్టు శుక్రవారం నిరాకరించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడి) ఫిర్యాదు (అభియోగపత్రానికి సమానమైనది)ను కొత్త చట్టం నిబంధనల కింద విచారణకు స్వీకరించలేమని ప్రత్యేక జడ్జీ విశాల్ గోగ్నే తెలిపారు. 'అభియోగపత్రంలో కొన్ని దస్తావేజులు మిస్ అయ్యాయి. వాటిని ఈడి దాఖలు చేయాలని ఆదేశించడం జరిగింది. ఆ తర్వాతే నోటీసు ఇవ్వాలో వద్దో అన్నది కోర్టు నిర్ణయిస్తుంది' అని స్పష్టం చేసింది. 'తామేమి దాచడం లేదు' అని ఈడి కోర్టుకు తెలుపుకుంది. కాగా జడ్జీ విచారణను మే 2కు వాయిదా వేశారు.




# పాక్ పౌరుల జాబితా పంపండి

(మొదటి పేజీ తరువాయి)

నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు. మరోవైపు భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు.. స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను సైతం భారత్‌ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. జమ్మూ కాశ్మీర్‌లో అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై కేంద్రం సీరియస్ అయింది. అందులోభాగంగా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ క్రమంలో భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులకు జారీ చేసిన వీసా గడువు ఏప్రిల్ 27వ తేదీతో ముగిస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ లోపు వారంతా దేశం వీడి వెళ్లవలసి ఉంటు-ందని పేర్కొంది. దీంతో భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు ద్వారా తమ దేశానికి తిరిగి ప్రయాణమయ్యారు. తమ బంధువులను కలుసుకునేందుకు తాము 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని వారు పేర్కొన్నారు. అంతేకాదు.. ఈ ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో అటారీ-వాఘా సరిహద్దును అధికారులు మూసివేసిన విషయం విదితమే. అలాగే న్యూఢిల్లీలోని పాకిస్థాన్ రాయబారి కార్యాలయంలోని దౌత్యవేత్తతోపాటు- మిగిలిన అధికారులు దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. అందుకోసం వారికి వారం రోజుల గడువు విధించింది. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్‌కు సింధు జలాలను నిలిపివేసింది. అలాగే అటారీ సరిహద్దును మూసివేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. దాదాపు 3 గంటల పాటు- జరిగిన ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకొంది.

# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటుంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటు-న్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధించినవారిని కలుసుకున్నారు.

# ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. క్వింటాకి 2,320 రూపాయలు మద్దతు ధర రావాల్సి ఉండగా దళారులకు 2 వేలు, 2,100 రూపాయలకే అమ్ముకుంటున్నారని చెప్పారు. ఇది రైతు కంటక ప్రభుత్వం అని హరీశ్‌రావు అన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్పి సగం మందికి చేయలేదని.. రైతు బంధుని వానకాలంలో ఎగ్గొట్టి యాసంగిలో రెండు మూడు ఎకరాలకే ఇచ్చారని తెలిపారు.అకాల వర్షాలు, వడగండ్ల వానల భయంతో రైతులు కల్లాల్లోనే ధాన్యాన్ని దళారులకు అమ్ముకునే దుస్థితి నెలకొందని హరీశ్‌రావు అన్నారు. గతేడాది వానాకాలంలో మొత్తం 1 లక్షా 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి, కేవలం 52 వేల మెట్రిక్ టన్నులే సేకరించగలిగిందని అన్నారు. మిగతా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బయటకు వదిలేసిందని.. అంటే మూడొంతుల్లో ఒక వంతు మాత్రమే కొనుగోలు చేయగలిగిందని అన్నారు. రెండొంతుల ధాన్యాన్ని రైతులు తక్కువ ధరకు అమ్ముకున్నారని చెప్పారు. యాసంగి పంటకు కూడా ప్రభుత్వంలో అదే నిర్లక్ష్యం కనబడుతోందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలు, గాలి దుమారం వల్ల మూడు నాలుగు లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిన్నది. అందుకు ఎకరాకి 20 వేల రూపాయలను ఇన్‌పుట్ సబ్సిడీగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ల ద్వారా నివేదిక తెప్పించుకొని రైతులను ఆదుకోవాలన్నారు. నంగునూరు మండలం పాలమాకుల వద్ద కొనుగోలు కేంద్రంలో వడ్లు కొని వారం అయినా ఇంకా రైతులకి డబ్బులు ఇవ్వలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏమో 48 గంటల్లో రైతులకు డబ్బులను అకౌంట్‌లో వేస్తున్నామని హైదరాబాద్‌తో చెబుతారని అన్నారు. గన్నీ బ్యాగులు నాణ్యంగా లేకపోవడం వల్ల హమాలీలకు ఇబ్బందిగా ఉందని.. తూకంలో క్వింటాకి రెండు కిలోలు తరుగు తీస్తున్నారని మండిపడ్డారు. అటు- అకాల వర్షాలు, ఇటు- రైతు బంధు, మద్దతు ధర రాక ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని వెంటనే ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


# పోన్ ట్యాపింగ్ కేసులో వాదనలు

### • మాజీ ఐజి ప్రభాకర్ రావు బెయిల్ పిటషన్‌పై విచారణ

**హైదరాబాద్,ఏప్రిల్25(తెలుగు వెలుగు):** తెలంగాణలో తీవ్ర చర్చనీయాంశమైన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐజీ ప్రభాకర్‌రావు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ఆయన తరపున ప్రముఖ న్యాయవాది సి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ప్రభాకర్‌రావు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారని, ముందస్తు బెయిల్ ఇస్తే వెంటనే హైదరాబాద్ వస్తారని కోర్టుకు వివరించారు. ఆయన 30 ఏళ్లకు పైగా వివిధ హోదాల్లో పని చేశారని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆయన క్యాన్సర్‌తో బాధపడుతున్నారని వివరించారు. ఇదే కేసులో నిందితుడిగా ఉన్న శ్రవణ్‌రావు ముందస్తు బెయిల్ పొందారని, అందువల్ల ప్రభాకర్‌రావుకు కూడా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. బెయిల్ ఇస్తే దర్యాప్తునకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని, రాజకీయ కక్ష సాధింపు చర్యగా ఫోన్ ట్యాపింగ్ కేసు పెట్టారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ సాక్ష్యాలను ధ్వంసం చేశారన్నది నిజం కాదని వాదించారు. పోలీసుల తరఫున సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. 65 ఏళ్ల వయసుందన్న సాకుతో ప్రభాకర్‌రావు దర్యాప్తు నుంచి తప్పించుకోలేరన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు- పూర్తి ఆధారాలు ఉన్నాయని, హార్డ్‌డిస్క్‌లను ధ్వంసం చేసి నీళ్లలో పడేసినట్లు దర్యాప్తులో తేలిందని లూథ్రా న్యాయస్థానానికి వివరించారు. ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయొద్దని కోరారు. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం.. తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది.

# మంత్రి పొంగులేటి పిఎల పేరుతో వసూళ్లు

### • ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు



**హైదరాబాద్,25(తెలుగు వెలుగు):** ఈజీమనీకి అలవాటు పడి సైబర్ మోసాలకు పాల్పడే వారు కొందరైతే.. మరికొందరేమో పొలిటికల్ లీడర్స్‌ను అడ్డం పెట్టుకుని సంపాదించాలని చూస్తుంటారు. తప్పు చేస్తే ఎప్పటి-కై-నా దొరకాల్సిందే కదా.. ఇదే రీతిలో ఇద్దరు వ్యక్తులు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్సనల్ అసిస్టెంట్స్ మంటూ అమాయకులను మోసం చేస్తున్నారు. చివరికి వీరి బాగోతం బట్టబయలు కావడంతో పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్సనల్ అసిస్టెంట్ ( పిఏ) ల మని చెప్పి అమాయకులను మోసగిస్తున్న ఇద్దరు వ్యక్తులను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బుస్సా వెంకటరెడ్డి ( 34), మచ్చ సురేష్ ( 30) హైదరాబాద్ నాగోల్‌లో నివాసముంటున్నారు. వీరు మంత్రిగారి పీఏలమంటూ రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫోన్లు చేసి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఇక నుంచి తన పీఏలమంటూ ఎవరైనా ఫోన్ చేస్తే, ఎలాంటి చిన్న అనుమానం కలిగినా సచివాలయంలోని తన కార్యాలయం 040-23451072 /040-23451073 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు సూచించారు. ఎవరైనా ఈ విధంగా అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

### • సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి




**హైదరాబాద్,25(తెలుగు వెలుగు):** హెచ్ఐసీసీలోని నోవాటెల్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' జరుగుతోంది. పెట్టుబడులు, న్యాయం, అహింస, ప్రపంచ శాంతి లక్ష్యంగా దీన్ని నిర్వహిస్తున్నారు. వివిధ దేశాల నుంచి ప్రతినిధులు తరలివచ్చారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులకు ఘనస్వాగతం లభించింది. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా కళాకారులు, పలువురు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. బోనాల డప్పులు, సాంస్కృతిక కార్యక్రమాలతో సదస్సుకు వారిని ఆహ్వానించారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు విదేశీ ప్రతినిధులు మంత్రముగ్ధులయ్యారు.భారత్ సమ్మిట్ - 2025 లో డెలిగేట్స్ సదస్సులో సమాచార పౌర సంబంధాలు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపాల్గొన్నారు. ఎంపీ లు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఫీన్ ల్యాండ్, థాయ్ లాండ్, బ్రిటన్ తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ కేంద్ర మంత్రి దిగ్విజయ్ సింగ్ ఈ.సదస్సుకు సమన్వయ అధికారిగా వ్యవహరించారు.

# జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

(మొదటి పేజీ తరువాయి)

డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ ఇచ్చిన నివేదికను చూసి బీఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భు తాలు సృష్టిస్తున్నా మని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్‌డీఎస్ఏ నివేదిక చూసి బీఆర్ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ల నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బీఆర్ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళ్ళు.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు. ఎన్‌డీఎస్ఏను రేవంత్ రెడ్డినో.. నేనో వేసింది కాదు. దేశంలో బెస్ట్ ఎక్స్‌పర్ట్స్ ఎన్‌డీఎస్ఏలో ఉన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఎన్‌డీఎస్ఏ వచ్చిందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నాము అని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారు..కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

# పాక్ పౌరులు తోణం దేశం విడిచి వెళ్లాలి

### • ప్రకటన విడుదల చేసిన డిజిపి

**హైదరాబాద్,ఏప్రిల్25(తెలుగు వెలుగు):** తెలంగాణలో వీసాలతో ఉన్న పాక్ పౌరులు వెంటనే దేశం విడిచి వెళ్లాలని, లేకుంటే చటంటప్రకారం చర్యలు తప్పవని డిజిపి హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్తాన్‌ను అన్ని రకాలుగా దెబ్బ కొట్టడానికి సిద్ధమైంది. ఇందులో భాగంగా పాకిస్తానీల వీసాలను రద్దు చేసింది. 48 గంటల్లో పాకిస్తానీలు దేశం వదలి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఇక, తెలంగాణ పోలీసులు శాఖ కూడా వీసాల రద్దు నేపథ్యంలో రాష్ట్రంలో ఉంటున్న పాకిస్తానీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో ..తెలంగాణలో ఉన్న పాకిస్తానీలు వెంటనే తమ దేశానికి వెళ్లిపోవాలి. పాకిస్తానీల వీసాలు 27 తర్వాత పనిచేయవు. మెడికల్ వీసాల మీద ఉన్నవారికి ఏప్రిల్ 29 వరకు మాత్రమే గడువు ఉంది. లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన వారికి ఈ నిబంధన వర్తించదు. పాకిస్తానీలు తమ దేశానికి అటారి బార్డర్ నుంచి వెళ్లొచ్చు. ఈనెల 30 వరకు అటారి బార్డర్ తెరుచుకుని ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పాకిస్తానీలు తమ దేశానికి వెళ్లిపోవాల్సిందే. ఒకవేళ అక్రమంగా తెలంగాణలో ఉంటే న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



## భారత రాష్ట్ర సమితి రాజతోత్సవ భాహిరంగ సభను విజయ వంతం చేయండి

**- జిన్నారం వెంకటేష్ గౌడ్**





**జిన్నారం:** జిన్నారం మండలం నల్తూరు గ్రామంలో ఈ నెల 27 వరంగల్ లో బి ఆర్ స్ పార్టీ భాహిరంగ సభను విజయవంతం చేయాలనీ రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్ గారు పిలుపు ఇచ్చారు బి ఆర్ స్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై ఈ సభను విజయవంతం చేయాలనీ పిలుపు ఇచ్చారుఈ కార్యక్రమంలో బి ఆర్ పార్టీ అధ్యక్షులు రాజేష్, శివరాజ్, నరేందర్, ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, జనర్దన్, శ్రీనివాస్ రెడ్డి, రాజు, రామకృష్ణ, కదీర్, శ్రీనివాస్ గౌడ్, సింహ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, బ్రాహ్మందర్, శాంతవర్మ రెడ్డి, కృష్ణ గౌడ్, సత్యనారాయణ గౌడ్, కావాలి శ్రీనివాస్, బాలు, వెంకటేష్, బాలేష్, దేవా వెంకటేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

## ప్రముఖ న్యాయవాది కంచి రాజగోపాల్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు



రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలో ప్రముఖ న్యాయవాది కంచి రాజగోపాల్ జన్మదినంగా సందర్భంగా ఆయన కార్యాలయంలో శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, అగ్గనూర్ నందు, అగ్గనూర్ కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో ఉగ్రదాడిని ఖండిస్తూ .. నిరసన



**తెలుగు వెలుగు(ఏర్గట్ల మండల్):** నిజామాబాద్ జిల్లా తొర్తి గ్రామంలో శుక్రవారం ముస్లింలు నల్ల రిబ్బన్ కట్టుకుని నమాజ్ చేసి నిరసన వ్యక్తం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.. కాశ్మీర్ లోకి అక్రమంగా చొరబడిన ఉగ్రవాదులు కాల్పులు జరిపి 27 మంది భారత పౌరులను కిరాతకంగా చంపడాన్ని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ ఘటనకు కారకులైన ఉగ్రవాదులను బహిరంగంగా ఉరితీయాలని, ఉగ్రవాదాన్ని అంతం చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముస్లిం సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదం నశించాలి

**- మొగలిగిద్దలో కోవత్తుల ర్యాలీ**

**మొగలిగిద్ద :** ఫరూక్ నగర్ మండలం మొగలిగిద్ద గ్రామంలో పహిల్గాం ఘటనను పురస్కరించుకొని శుక్రవారం రాత్రి గ్రామస్తులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదులకు, పాకిస్తాన్ దేశానికి వ్యతిరేకంగా గ్రామంలో పెద్ద ఎత్తున వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉగ్రవాదాన్ని అణగదొక్కాలని ఉగ్రవాదులకు మద్దతు ఇస్తున్న పాకిస్తాన్ తదితర దేశాలపై యుద్ధం ప్రకటించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. భారతదేశానికి ప్రజలు ఈ సమయంలో పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. గ్రామంలో పలు వీధుల గుండా కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ ఘటనలో మృతి చెందిన ప్రజల ఆత్మ శాంతించేందుకు మౌనం పాటించారు




## భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**షాద్ నగర్:** నేటి నుంచి హైదరాబాద్ లోని హెచ్.సి.సి. లో జరుగుతున్న భారత్ సమ్మిట్ లో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో వందకు పైగా దేశాల నుంచి ప్రతినిధులు హాజరు అయ్యారు. దాదాపు 450 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్ కు హాజరు కానున్నారు.రాష్ట్రాన్ని పెట్టుబడులు, ఆర్థిక వృద్ధి, మేధో నాయకత్వంలో అగ్రగామిగా నిలిపేందుకు ఈ సదస్సు కీలకం కానున్నది. రాష్ట్రంలో దేశవిదేశీ పెట్టుబడులను పెంచడం, రాష్ట్రాన్ని పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయడం,సాంకేతిక ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించడం తదితర సదస్సులో భాగంగా ఉన్నాయి. ఈ సదస్సులో భాగంగా రాష్ట్రంలోని వనరులు, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించేందుకు ప్రత్యేక స్లాట్ కేటాయించారుతెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జిగా మీనాక్షి నటరాజన్,మంత్రులు, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క పిలుపు.. దేశ సమగ్రతకు మెప్పు..

- **పేదలకు అండగా.. దేశ లౌకికత్వానికి బాసటగా.. ఖాజా పాషా..**



**షాద్ నగర్:** ఒక జర్నలిస్టుగా వార్తలు రాయడంతో పాటు, పేద ప్రజలకు అండగా ఉంటూ, అత్యవసర సమయంలో నేను ఉన్నానంటూ వారికి చేదోడు వాదోడుగా నిలుస్తూ ఒక మానవ మూర్తిగా నిలిచిన షాద్ నగర్ జర్నలిస్టు ఖాజాపాషా కెపి.. ఇది ఒక్కటే నా అభిమతం కాదు.. భారతదేశంలో పుట్టిన పౌరుడిగా దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యతగా వ్యవహరిస్తూ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల దుష్ చర్యలు ఖండిస్తూ ముస్లింలు దేశానికి వ్యతిరేకం కాదంటూ దేశ సౌభ్రత్వాన్ని కాపాడేందుకు ముస్లింలందరూ కూడా ఏకం కావాలని పిలుపు నివ్వడం, ఆ సందేశానికి ముస్లిం అందరూ ఏకతాటి పైకి రావడం, కేంద్ర ప్రభుత్వం తీసుకుని నిర్ణయాలకు తమ మద్దతు ఉంటుందని ప్రకటించడం హర్షనీయం. ఒక జర్నలిస్టుగా దేశ సమగ్రత, సౌభ్రాతృత్వాన్ని కాపాడే విషయంలో కూడా మీరు ముందు అడుగు వేయడం, పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను అంతం చేయాలని, భారతదేశానికి ముస్లింలు అంతా కూడా బాసటగా నిలువలంటూ హలో షాద్నగర్ గ్రూపులో ఒక మెసేజ్ పెట్టడం, దీనికి సంబంధించి ముస్లిం సోదరులు అంతా కూడా భారతదేశానికి అండగా నిలిచి పాకిస్తాన్కు వ్యతిరేకంగా ర్యాలీలో నిర్వహించడం హర్షనీయం.

## చేసేది మంచి.. మా మంచి 'కంచి'..

**● న్యాయ కోవిదుడు మన రాజగోపాలుడు.. ● మూడు దశాబ్దాల న్యాయప్రస్థానం.. ● ఎందరో నిరుపేదలకు న్యాయం.. ● జర్నలిస్ట్ కేపి ఆధ్వర్యంలో షాద్ నగర్ లో వైభవంగా జన్మదిన వేడుకలు.. ● కంచి రాజగోపాల్ ను సన్మానించిన మైనార్టీ నేత జమృత్ ఖాన్, మాజీ ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి, జర్నలిస్ట్ రాఘవేంద్ర గౌడ్ తదితరులు**







**షాద్ నగర్:**కంచు కంఠంతో వాదించి అన్యాయానికి అడ్డుగా నిలబడతాడు.. "కంచి" అనే పేరును అనునిత్యం నిలబెడతాడు.. పేరులో కంచి.. వృత్తిలో మంచి.. అతనే మన కంచి రాజగోపాల్. మూడు దశాబ్దాల ప్రస్థానంలో న్యాయవాది గా సేవలు అందిస్తూ అన్యాయానికి గురి అవుతున్న ఎంతోమంది నిరుపేదలను, సామాన్యులను ఆదుకున్న మహెూన్నత వ్యక్తిత్వం ఆయన సొంతం. నిజాయితీతో, క్రమశిక్షణతో నిరంతరం ముందుకు సాగుతూ న్యాయవాదిగా తనదైన ముద్ర వేసిన ఆయన నేటికీ అదే పందాలో తగ్గేదేలే అంటూ ముందుకు సాగుతున్నారు. షాద్ నగర్ పరిధిలో న్యాయవాదిగా ఆయనకు ఉన్న గుర్తింపు అంతా ఇంకా కాదు. అలాంటి న్యాయవాది రాజగోపాల్ జన్మదిన జరుపుకుంటున్న శుభ సందర్భంలో షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్, టియుడబ్ల్యూజే రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి ఖాజా పాషా (కేపీ) ఆధ్వర్యంలో ఆయన మిత్ర బృందం మైనార్టీ నేత జమృత్ ఖాన్, మధురపురం ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు రాఘవేందర్ గౌడ్, పాటిగడ్డ రాజశేఖర్ రెడ్డి, యువ నాయకుడు మధు శాలువాలతో ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేపీ మాట్లాడుతూ ఎవరికీ తలవంచకుండా, కేవలం న్యాయానికి మాత్రమే తలవంచుతూ న్యాయం కోసం పోరాడే వారికి నిరంతరం అండగా నిలిచే వ్యక్తి రాజగోపాల్ అని కొనియాడారు. ఆయన తన న్యాయవాద వృత్తిలో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అతనిలాంటి మంచి న్యాయవాది తనకు స్నేహితుడిగా ఉండడం అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ జన్మదిన వేడుకలలో కోచగంటి భాను శర్మ, ఎస్పీ శివ, షహిద్, కొత్త సందీప్ తదితరులు ఉన్నారు.

## హిందుస్థాన్ జిందాబాద్.. పాకిస్తాన్ ముర్దాబాద్

- **మొగలిగిద్దలో ముస్లిం మైనార్టీల ర్యాలీ**
- **ఉగ్రవాదులను అంతమొందించాలని పిలుపు**
- **దేశ ప్రధాని మోడీకి మద్దతు**



**షాద్ నగర్:** హిందుస్థాన్ జిందాబాద్.. పాకిస్తాన్ ముర్దాబాద్ అంటూ రంగారెడ్డి జిల్లా మొగలిగిద్ద గ్రామంలో ముస్లిం మైనార్టీలు ర్యాలీ నిర్వహించారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల చేష్టలపై కదం తొక్కారు. భారతదేశాన్ని ఎవరు తమ నుండి వేరు చేయలేరని ప్రధానమంత్రి మోడీ పాకిస్తాన్ ఉగ్రవాదులపై ఉక్కుపాదం మోపాలంటూ శుక్రవారం నమాజ్ ప్రార్థనల అనంతరం పెద్ద ఎత్తున కదలి వచ్చారు. నరేంద్ర మోడీ తీసుకునే ప్రతి నిర్ణయం లో ముస్లిం ప్రజల భాగస్వామ్యం ఉంటుందని ఎలాంటి సందేహాలు అవసరం లేదని తామందరం భరతమాత బిడ్డలం అంటూ స్పష్టం చేశారు. భారతదేశ ఒక సెక్యూలర్ దేశమని ఇందులో ఎలాంటి సందేహం ఉండబోదని రాజకీయ నాయకులు పార్టీల స్వార్థం వీడి దేశ భద్రతకు దేశ ఔన్నత్యానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమయం వస్తే ముందుగా నిలబడేది ముస్లిం పౌరులేనని పాకిస్తాన్ అడ్డగోలు చేష్టలను చూస్తూ ఊరుకోమని భారతమాత బిడ్డలమే అందరం అంటూ నినదించారు. భారత ప్రధానమంత్రి మోడీ ఇలాంటి నిర్ణయం తీసుకున్న తమకు సమంజసమేనని ఈ దేశంలో మాత్రం టెర్రరిజం అనే భూతాన్ని పారద్రోలాలని పిలుపునిచ్చారు..

## ఆటల్లో క్రికెట్ క్రేజ్ గొప్పది: షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

- **షాద్ నగర్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం**
- **చిన్నారులతో క్రికెట్ ఆడి ఉత్సాహపరిచిన ఎమ్మెల్యే**



**షాద్ నగర్:**క్రీడలలో క్రికెట్ ఆటకు ఉన్న క్రేజ్ గొప్పదని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ 2025 కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా లాంఛనంగా శుక్రవారం ప్రారంభించారు. క్రికెట్ కోచర్స్ రంజిత్, డేవిడ్ (మున్నా), మురలీకృష్ణ, మథిన్, శివ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వేసవి శిక్షణ శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూం ఐదేళ్ల చిన్నారి బాలుడితో స్వయంగా ఎమ్మెల్యే శంకర్ క్రికెట్ ఆడి అతని ముచ్చట తీర్చారు. అతని బౌలింగ్లో బ్యాటింగ్ చేయడంతో పాటు అదే విధంగా ఆ బుల్లి క్రీడాకారుడికి బౌలింగ్ కూడా ఎమ్మెల్యే స్వయంగా చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో కరాచలనం చేసి కార్యక్రమాన్ని రక్తి కట్టించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ.. చిన్నారులలో దాగివున్న అసమాన ప్రతిభను ఇలాంటి కార్యక్రమాల ద్వారా వెలికి తీసి వారిని భవిష్యత్తులో ముందుకు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే అన్నారు. ప్రపంచంలో క్రికెట్ ఆటకు ఉన్నంత క్రేజ్ మరే ఆటకు ఉండదని అన్నారు. వేసవి సందర్భంగా చిన్నారులు ఎక్కడో వృధాగా తిరగకుండా ఇలాంటి శిబిరాలు సద్వినియోగం చేసుకుంటే వారిలో ఉన్న ప్రతిభ వెలిగితేసినట్టు అయితుందని తెలిపారు. షాద్ నగర్ క్రికెట్ అకాడమీ చేస్తున్న ఈ గొప్ప ప్రయత్నాన్ని ఎమ్మెల్యే శంకర్ అభినందిం చారు. క్రికెట్ కోచ్ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఈ శిబిరాల్లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు ఎమ్మెల్యే శంకర్ జ్ఞాపికలు అందజేశారు. అనంతరం క్రికెట్ కోచ్ రంజిత్ ఎమ్మెల్యే శంకర్ తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణ రెడ్డి,వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నేతలు చెంది తిరుపతి రెడ్డి,రఘు నాయక్, ఆగ్గనూర్ బస్వాం అప్ప, కొత్తూరు సుదర్శన్ గౌడ్, చలివెంద్రం పల్లి రాజు, జంగా నర్సింహులు, కొమ్ము కృష్ణ,ఇబ్రహీం, కేకే కృష్ణ, సోలి పూర్ శ్రీశైలం గౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధన్ మోహన్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నేత పులి మామిడి రాజేష్ గౌడ్ , జాంగారి రవి ,ఖదీర్, ఎలికట్ట మాజీ ఎంపీటీసీ శ్రీశైలం,ఖాబిర్, లింగారెడ్డి గూడ అశోక్, ముబరాక్ ఖాన్, గోపాల్ నాయక్ , నడికూడ యాదగిరి యాదవ్, రాయ్కల్ శ్రీనివాస్, వెంకట్ నర్సింహ రెడ్డి, టీజీ శ్రీనివాస్,మాణిక్యం, మంగ అశోక్,కుమార్ స్వామి,అన్వర్, నర్సింహులు, సీతారాం, సింగారం దర్శన్, సాజిద్ ,బండిశ్రీనివాస్, దిలీప్ కుమార్,అర్జున్ లక్ష్మ న్, పద్మరం వెంకటేష్ యాదవ్, శ్రీనాథ్,మార్గం రాజేష్ కుమార్, గంగనమోని సత్యయ్య, సాయి, కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పేట సిఐగా విధుల్లో చేరిన పింగిలి నాగరాజు నియామకం



**తెలుగు వెలుగు ప్రతినిధి (అశ్వారావుపేట):** అశ్వారావుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్నతాధికారులు పింగిలి నాగరాజును శుక్రవారం విధుల్లో చేరారు. ఇప్పటి వరకూ సిఐగా పనిచేసిన కరుణాకర్ ఐజి కార్యాలయానికి అటాచ్ చేయగా ఆయన స్థానంలో సిసిఎస్ 1 భద్రాద్రి కొత్తగూడెంలో పనిచేస్తున్న నాగరాజును అశ్వారావుపేటకు నియామకం చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన బాధ్యతలు స్వీకరించారు.

## అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే జారె






**తెలుగు వెలుగు ప్రతినిధి ( అశ్వారావుపేట):** హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో జరగుతున్న అంతర్జాతీయ సదస్సులో స్థానిక ఎమ్మెల్యేజారె ఆదినారాయణ శుక్రవారం పాల్గొన్నారు. 70 వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న ఈ సదస్సులో సమకాలిన ప్రపంచ సమస్యపై సుమారు వందకు పైగా వివిధ దేశాలనుంచి వచ్చిన 450 మంది ప్రజాప్రతినిధులతో ఆర్థిక కాలుష్య న్యాయాలు, బహుళత్వ వైవిధ్యం తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ప్రపంచ కార్పొరేట్ నాయకులు, వివిధ పార్టీల మంత్రులు, విద్యావేత్తలు, పౌర సమాజ ప్రతినిధులు, 20 అంతర్జాతీయ థింక్ ట్యాంక్ ల సభ్యులు పాల్గొన్నారు.

## సుమిత్ర నగర్ బస్ స్టాప్‌లో అన్ని బస్సులు ఆపేలా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే గాంధీ...

**- అభినందించిన కళాశాల యాజమాన్యం విద్యార్థులు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డికి ప్రగతి మహిళా కళాశాల యజమాన్యం, కాలేజీ విద్యార్థులు సుమిత్ర నగర్ రాందేవ్ బస్ స్టాప్ లలో అన్ని బస్సులు ఆగటం లేదని తెలిపారు. దీనికి స్పందించి జె పురేందర్ రెడ్డి శేర్లింగంపల్లి ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీకి విద్యార్థుల సమస్యను వివరించి చెప్పారు. ఇందుకు గాను ఎమ్మెల్యే వెంటనే స్పందించి కూకట్పల్లి డిపో మేనేజర్ హరికి లెటర్ ఇవ్వడం జరిగింది. మేనేజర్ తో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడి వెంటనే ఈ రెండు బస్టాపుల్లో బస్సులు నిలుపేటట్లు చర్యలు తీసుకోవాల్సిందిగా తెలిపారు. మేనేజర్ హరి మాట్లాడుతూ వీలైనంత త్వరలోనే అన్ని బస్సులకు సుమిత్ర నగర్ లో బస్ స్టాప్ లో బస్సులు ఆగేటట్లు అరేంజ్ చేస్తామని తెలిపారు. అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి వి తాండవ కృష్ణ జి నర్సింగరావు తదితరులు పాల్గొని మేనేజర్ గారికి మెమరండం అందజేశారు.



సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామ ప్రజలకు ప్రమాదం తప్పింది TCI ఎక్స్ప్రెస్ వ్యాన్ బ్రేకులు ఫెయిల్ అయి డివైడర్ పై ఎక్కించి కొద్ది దూరం వెళ్లడంతో పరిశ్రమలకు విద్యుత్తు సప్లై నిలిచిపోయింది గ్రామస్తులు దానిని చూసి వెంటనే ఫోన్ చేయగా స్థానిక పోలీసులు విద్యుత్ ఏఈ వెంటనే స్పందించి దానిని బాగు చేసే విధంగా ఎవరికి ప్రమాదం కాకుండా చర్యలు చేపట్టారు

## కళాశాల నిర్మాణంతో అద్భుతాన్ని ఆవిష్కరిస్తాం

- **షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**
- **కళాశాల ముఖద్వారానికి తొలిపూజలు..**
- **మూడవ అంతస్థకు లాంఛనంగా శంకుస్థాపన**
- **ముఖ్య నాయకులు, మీడియా ప్రతినిధులతో శంకుస్థాపన కార్యక్రమం**





**షాద్ నగర్ :** కళాశాల నిర్మాణంలో అద్భుతాన్ని ఆవిష్కరించబోతున్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలో దాతల సహకారంతో నిర్మాణం చేపడుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ముఖద్వారం పనులను ఆయన ప్రారంభించారు. అదేవిధంగా కళాశాల మూడవ అంతస్తు నిర్మాణం పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలను సాధారణంగా కాకుండా అత్యాధునిక సదుపాయాలతో, ఎక్కడా లేనివిధంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ కళాశాలల స్థాయి సదుపాయాన్ని విద్యార్థులకు కల్పించబోతున్నామని ఆయన వెల్లడించారు. ఒక్క గంట కూడా విశ్రమించకుండా కళాశాల నిర్మాణం కోసం కూలీలు పని చేస్తున్నారని, వీలైనంత వేగంగా కళాశాల నిర్మాణాన్ని వారు పూర్తి చేస్తారని ఈ సందర్భంగా వెల్లడించారు. కళాశాల నిర్మాణానికి దాతలు ముందుకు రావడం సంతోషకరమని, వారి సహకారం వల్లనే ఎలాంటి ఆటంకం లేకుండా పనులు ముందుకు సాగుతున్నాయని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఒక పట్టుదలతో చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరి సహకారం ఉందని, మీడియా కూడా ఇందులో కీలక భాగస్వామిగా మారిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మూడో అంతస్తు పూజలు సీనియర్ జర్నలిస్ట్ కస్తూరి రంగనాథ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కృష్ణారెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, శ్రీశైలం తదితరులు కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణ రెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నేతలు చెంది తిరుపతి రెడ్డి, రఘు నాయక్, ఆగ్గనూర్ బస్వాం అప్ప, కొత్తూరు సుదర్శన్ గౌడ్, చలివెంద్రం పల్లి రాజు, జంగా నర్సింహులు, కొమ్ము కృష్ణ,ఇబ్రహీం, కేకే కృష్ణ, సోలి పూర్ శ్రీశైలం గౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మోహన్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ మధన్ మోహన్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నేత పులి మామిడి రాజేష్ గౌడ్ , జాంగారి రవి ,ఖదీర్, ఎలికట్ట మాజీ ఎంపీటీసీ శ్రీశైలం,ఖాబిర్, లింగారెడ్డి గూడ అశోక్, ముబరాక్, గోపాల్ నాయక్, నడీకూడ యాదగిరి యాదవ్, రాయ్ కల్ శ్రీనివాస్, వెంకట్ నర్సింహ రెడ్డి,టీజీ శ్రీనివాస్,మాణిక్యం, మంగ అశోక్,కుమార్ స్వామి,అన్వర్, నర్సింహులు, సీతారాం, సింగారం దర్శన్, సాజిద్ ,బండిశ్రీనివాస్, దిలీప్ కుమార్,అర్జున్ లక్ష్మ న్, పద్మరం వెంకటేష్ యాదవ్, శ్రీనాథ్, మార్గం రాజేష్ కుమార్, ఆర్ గంగనమొని సత్యయ్య, సాయి, కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## దేశ ప్రజలంతా ఐక్యంగా ఉండి ఉగ్రదాడులను తిప్పి కొట్టాలి

- **బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** దేశ ప్రజలంతా ఐక్యంగా ఉండి ఉగ్రదాడులను తిప్పి కొట్టాలనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. పహాల్ గావ్ పర్యాటకులపై ఉగ్రవాదుల అమానుష్య దాడికి వ్యతిరేకంగా కూకట్ పల్లీలో రామాలయం నుంచి తాంద్రపాపారాయుడు సర్కిల్ వరకు రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించన క్యాండిల్ ర్యాలీలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన ప్రజలను స్మరించుకొని కొవ్వొత్తులు వెలిగించి వారికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూమానవత్వానికి మచ్చ తెచ్చే ఇలాంటి సంఘటనలను ఉపేక్షించేది లేదనీ ఉగ్రవాదాన్ని ఈ ప్రపంచంలో ఉండకుండ నియంత్రించాల్సిన బాధ్యత ప్రపంచంలోనీ ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం వారిని ఆదుకుంటుందని, ఉగ్రవాదులు మళ్లీ ఇలాంటి దాడులు చేయకుండా నరేంద్ర మోడీ చర్యలు చేపట్టారని తెలియజేశారు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు మోడి తగిన బుద్ధి చెప్తారని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యంజల పద్మయ్య, బిజెపి సీనియర్ నాయకులు కొండయ్య చౌదరి, డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు, డివిజన్ నాయకులు శంకర్ రెడ్డి, కృష్ణప్రియ, దుర్గా ప్రసాద్ రావు, చంద్రప్రకాష్ రెడ్డి, వీరన్ కుమార్, ఫణీంద్ర శర్మ, విశాల్ సాగర్, మంజునాథ్ బిజెపి నాయకులు కార్యకర్తలు కర సేవకులు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హిందుస్థాన్ జిందాబాద్.. పాకిస్తాన్ ముర్దాబాద్

- **సంగెం ముస్లిం మైనార్టీల నిరసన**
- **ఉగ్రవాదులను అంతమొందించాలని పిలుపు**
- **దేశ ప్రధాని మోడీకి మద్దతు**



**షాద్ నగర్ :**హిందుస్థాన్ జిందాబాద్.. పాకిస్తాన్ ముర్దాబాద్ అంటూ రంగారెడ్డి జిల్లా సంగెం గ్రామంలో ముస్లిం మైనార్టీలు నిరసన నిర్వహించారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల చేష్టలపై కదం తొక్కారు. భారతదేశాన్ని ఎవరు తమ నుండి వేరు చేయలేరని ప్రధానమంత్రి మోడీ పాకిస్తాన్ ఉగ్రవాదులపై ఉక్కుపాదం మోపాలంటూ శుక్రవారం నమాజ్ ప్రార్థనల అనంతరం కదలి వచ్చారు. నరేంద్ర మోడీ తీసుకునే ప్రతి నిర్ణయం లో ముస్లిం ప్రజల భాగస్వామ్యం ఉంటుందని ఎలాంటి సందేహాలు అవసరం లేదని తామందరం భరతమాత బిడ్డలం అంటూ స్పష్టం చేశారు. భారతదేశ ఒక సెక్యూలర్ దేశమని ఇందులో ఎలాంటి సందేహం ఉండబోదని రాజకీయ నాయకులు పార్టీల స్వార్థం వీడి దేశ భద్రతకు దేశ ఔన్నత్యానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమయం వస్తే ముందుగా నిలబడేది ముస్లిం పౌరులేనని పాకిస్తాన్ అడ్డగోలు చేష్టలను చూస్తూ ఊరుకోమని భారతమాత బిడ్డలమే అందరం అంటూ నినదించారు. భారత ప్రధానమంత్రి మోడీ ఇలాంటి నిర్ణయం తీసుకున్న తమకు సమంజసమేనని ఈ దేశంలో మాత్రం టెర్రరిజం అనే భూతాన్ని పారద్రోలాలని పిలుపునిచ్చారు.

## కేసీఆర్ ప్రసంగం కోసం కోట్ల మంది ఎదురు చూస్తున్నారు

- **ఎమ్మెల్సి నాగరకుంట నవీన్ రెడ్డి**
- **మహబూబ్ నగర్ జిల్లా పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో కార్యకర్తలతో సమావేశం**
- **పాల్గొన్న పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి లక్ష్మా రెడ్డి,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే ఆలా వెంకటేశ్వర్ రెడ్డి**







**మహబూబ్ నగర్ :** ఈనెల 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ నేపథ్యంలో మహబూబ్నగర్ న్యూ టౌన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో మరియు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి లక్ష్మా రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆలా వెంకటేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాలమూరు ఎమ్మెల్సి నాగరకుంట నవీన్ రెడ్డి మాట్లాడుతు ఈనెల 27వ తేదీన వరంగల్ లో బీఆర్ఎస్ రజతోత్సవ సభలో మాజీ ముఖ్య మంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారి ప్రసంగం కోసం కోట్ల మంది ఎదురుచూస్తున్నారు అని వారు మాట్లాడిన ప్రసంగాని ప్రతి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరికి చేరేలా చూడాలని అన్నారు.వరంగల్ లోని ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దామని అంతే కాకుండా సభకు వచ్చే నాయకులు కార్యకర్తలు జాగ్రత్తగా వచ్చి తిరిగి వెళ్లాలని భద్రతాపరమైన సూచనలను సూచించారు.

## ఈనెల 27న జరిగే చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**తెలుగు వెలుగు ఏప్రిల్ 25 రంగారెడ్డి జిల్లా:** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్ని పురస్కరించుకొని, ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా ఎల్ బి నగర్ నియోజకవర్గంలోని చైతన్యపురి డివిజన్‌లోనీ ఫణిగిరి కాలనీ తెలంగాణ చౌరస్తాలో శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు శివ ప్రకాష్ ఆధ్వర్యంలో జెండా పండగను ఘనంగా నిర్వహించారు. ఈ జెండా పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్ బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పద్నాలుగేళ్లు ఉద్యమం, పదేళ్లు ప్రభుత్వంలో.. ఇప్పుడు ఏడాదిన్నరగా ప్రతిప క్షం.. ఏ పాత్ర అయినా బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ తెలంగాణ పక్షమని అన్నారు.ఉద్యమకారులు కొత్తపేట, చైతన్యపురి మాజీ కార్పొరేటర్లు సాగర్ రెడ్డి, విటల్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ తోట మహేష్ యాదవ్, మహిళా ప్రెసిడెంట్ నాగలక్ష్మి, చంద్రశేఖర్, ఫణిగిరి కాలనీ ప్రెసిడెంట్ అజయ్ కుమార్, రవి యాదవ్, కడియం మోహన్, ప్రవీణ్ కుమార్, సాయినాథ్ రాజ్, సాయి యాదవ్, సుబ్బు, సుధాకర్, తరుణ్, పవన్, గణేష్, వల్లీ, ఆసిఫ్, శ్రీహరి, పవన్, నరేష్, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, యువత తదితరులు పాల్గొన్నారు.



# ఈ దేశ సమగ్రతకు, రక్షణకు ఎటువంటి త్యాగానికైనా ముస్లింలు సిద్ధం

**● ఉగ్రవాదాన్ని ముస్లింలు సమర్థించరు ● షాద్ నగర్‌లో ఉగ్రవాదంపై కదం తొక్కిన ముస్లింలు ● పటేల్ రోడ్ జామియా మస్జీద్ నుండి ఎమ్మార్వో కార్యాలయానికి భారీ ర్యాలీ ● భారత్ వెంటనే ముస్లింలు అంటూ సందేశం ● పహిల్గాం ఉగ్రదాడిపై కన్నెర్ర మృతుల కుటుంబాలకు సానుభూతి ● ఇక్కడే పుట్టాం ఇక్కడే చస్తాం.. భారత్ మా తల్లి**

**షాద్ నగర్:** ఉగ్రవాదాన్ని ఇస్లాం ఎంత మాత్రం సమర్థించదని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ముస్లిం మైనార్టీ సోదరులు స్పష్టం చేశారు. పహిల్గాం ఉగ్రవాద దుశ్చర్యపై కదం తొక్కుతూ భారత ప్రభుత్వానికి సంఘీభావం తెలియజేశారు. ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెగిలించాలని దేశానికి ప్రతి ముస్లిం పౌరుడు అండగా నిలుస్తాడని సంఘీభావం తెలియజేస్తూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని పటేల్ రోడ్డులో గల జామియా మస్జిద్ నుండి పట్టణానికి చెందిన వేలాదిమంది ముస్లిం మైనార్టీలు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఒక మనిషిని హత్య చేస్తే సర్వ మానవాళిని హత్య చేసినట్లేనని ఖురాన్ చెబుతుందని, నిజమైన ముస్లిం ఎప్పుడూ పహల్గావ్ వంటి ఘాతుకానికి పాల్పడరని ఆయన అన్నారు. ఉగ్రవాదం అనేది డబ్బు కోసమో, పరపతి కోసమో సాగించే రాక్షస క్రీడగా పేర్కొన్నారు. జరిగిన ఘటనను ఇస్లాం ముక్త కంఠంతో ఖండిస్తుందన్నారు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారికి దేశ రక్షణ వ్యవస్థ తగిన బుద్ధి చెబుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. భారతదేశంలో ముస్లింలు అంతా హిందూ ముస్లిం భాయ్ భాయ్ నినాదంతో ఉన్నారన్నారు. ఉగ్రవాదులను ఈ దేశ ముస్లింలకు




ముడి పెట్టి చూడవద్దన్నారు. ఈ దేశ సమగ్రతకు, రక్షణకు ఎటువంటి త్యాగానికైనా ముస్లింలు సిద్ధంగా ఉంటారన్నారు. పహల్గావ్ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మరోసారి గుర్తు చేశారు. **మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి – మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ ...** పహిల్గాం ఘటనలో అమాయకులైన పర్యాటకులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపిన సంఘటన అత్యంత దారుణమని పట్టణ మైనార్టీ నేత మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మహమ్మద్ ఇబ్రహీం, అసలు ముక్తార్ అలీ, అబ్దుల్ జామీ తదితరులు పేర్కొన్నారు. ఈ సంఘటనను ముస్లిం సమాజం తీవ్రంగా ఖండిస్తుందని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఈరోజు సాయంత్రం 7:30 గంటల సమయంలో పట్టణంలో క్యాండిల్ ర్యాలీ ముస్లిం సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంఘటనను ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వానికి తమ మద్దతు తెలియజేస్తున్నామని ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని వారు డిమాండ్ చేశారు. **మా మనోభావాలను కించపరచవద్దు ...** పహిల్గాం ఘటనను అడ్డంగా పెట్టుకుని రాజకీయంగా ముస్లింలను టార్గెట్ చేయొద్దని షాద్ నగర్ పట్టణ మైనార్టీ నేత జమ్రుద్ ఖాన్ పేర్కొన్నారు. టెర్రరిస్టులు ఎంతోమంది ఎన్నో వర్గాల వారు



ఉండవచ్చని, నక్సలైట్లు ఇంకా ఇతర వర్గాల వారు ఎందరో అసాంఘిక శక్తులు ఉన్నారని కాకపోతే ముస్లిం మతస్తులనే టార్గెట్ చేసి దేశం నుండి వారిని వేరుగా చేసే ప్రయత్నం చేయవద్దని అప్పీల్ చేశారు. ముస్లింలు ఎలాంటి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నారని దేశం కోసం తాము ముందు వరసలో ఉంటామని పేర్కొన్నారు.దేశ ద్రోహులు అన్నీ మతాల్లో ఉన్నారని కేవలం ముస్లిం సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని కొందరు మాట్లాడడం సబబు కాదని పేర్కొన్నారు. ఈ దేశం కోసం ఏ త్యాగానికైనా తమ సిద్ధంగా ఉన్నామని అనవసరంగా హిందూ ముస్లింల సఖ్యతను దెబ్బతీయకూడదని పేర్కొన్నారు. ఎమ్మార్వో కార్యాలయంలో ప్రభుత్వానికి ఉగ్రవాదుల చర్యను ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు.. స్థానిక తహసీల్దార్ పార్థసారధి కి మెమోరాండం అందజేశారు. ఈ ర్యాలీ హఫీజ్ సయ్యద్ మునవ్వర్ అలీ, హఫీజ్ సయ్యద్ అజార్, సయ్యద్ ఇబ్రహీం, బాబర్ అలీ ఖాన్,సర్వర్ పాషా,షాద్ నగర్ క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షులు స్వామి దాస్,జమ్రుద్ ఖాన్,రబ్ జామి, జాకిర్ హుస్సేన్,అసద్, గౌస్ జానీ,మహబూబ్, ముబీన్ ఖాన్, ముబారక్ అలీ ఖాన్, కబీర్ అహ్మద్, అలీం సకిబ్,ముస్తాక్ హుస్సేన్,పాషా, తాహేర్, ఖదీర్, సలీం, పెద్దఎత్తున పాల్గొన్నారు

---

# భారత్ మాతకు జై..!

**● పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రతికారం తీర్చుకోవాల్సిందే**
**● కాశ్మీర్‌కి జీవనాధారమైన పర్యాటక రంగాన్ని దెబ్బ తీసే కుట్ర**
**● దేశ విశ్వాసాన్ని ఉగ్రవాదం గాయపరిచింది**
**● దేశంలోని ప్రతి పౌరుడూ భద్రతతో బతకగలడన్న నమ్మకాన్ని తిరిగి నిలబెట్టాలి**
**● దాడి వెనుక మతం కాదు.. ఆర్థిక విధ్వంసమే కాశ్మీర్ అందాలను హరించే కుట్ర**
**● పాకిస్తాన్ ఉగ్రవాదులను చంపాల్సిందే..? దేశంలో ముస్లింలు భారత్ వెంటే..**
**● పాకిస్తాన్ ఉగ్రవాద కుక్కలను తరిమికొట్టాల్సిందే**
**● ఈ దేశం తిండి తిని ఇతర దేశం పాట పాడితే సహించేది లేదు**
**● సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కేపీ)**
**● ముస్లిం సోదరులారా కదలిరండి ఉగ్రవాదాన్ని తరిమికొడదాం..**

పహల్గామ్‌లో జరిగిన ఈ దాడి కేవలం హింసకర చర్య కాదు, ఇది అమాయకుల ప్రాణాలను తీసిన విషాదం మాత్రమే.. అది కాశ్మీర్‌కి జీవనాధారమైన పర్యాటక రంగాన్ని, ఆ ప్రాంత ప్రజల మనసులను, మరియు ఒక దేశంగా మన విశ్వాసాన్ని గాయపరిచింది. ప్రాణాలు కోల్పోయిన వారికి, గాయపడినవారికి, మరియు ఆ దారుణ దృశ్యాన్ని చూసిన ప్రతి ఒక్కరికి నా గుండె నిండిన సానుభూతి తెలుపుకుంటున్నాను.ప్రభుత్వం తప్పనిసరిగా దీన్ని తీవ్రంగా తీసుకుని చర్యలు తీసుకోవాలి. కానీ కేవలం ప్రతీకారంతో కాదు ప్రజల నమ్మకాన్ని తిరిగి చెల్లించేందుకు, దేశంలోని ప్రతి పౌరుడూ భద్రతతో బతకగలడన్న నమ్మకాన్ని తిరిగి నిలబెట్టేందుకు..! నా చిన్న కుమారుడు మహ్మద్ రహ్మాన్ షాద్ నగర్ నుండి పహల్గామ్‌ను సందర్శించిన ప్రయాణికుడిగా, ప్రపంచంలో ఎన్నో ప్రదేశాలు చూసిన వ్యక్తిగా, నాకు తెలుసు ఒక ప్రదేశాన్ని మనం విశ్వసించి వెళ్లడం, అక్కడి ప్రజలపై నమ్మకం పెట్టడం అనేది చాలా బలమైన అనుభూతి. కానీ ఈ దాడి ఆ విశ్వాసాన్ని గేలికి పారేయాలనే కుట్ర. ఒక పర్యాటకుడి తండ్రిగా ఒక భరత మాత బిడ్డగా నేను దీన్ని ఖండిస్తున్నాను. దేశంపై దాడి చేయడం వల్ల వాళ్ల ఉద్దేశం స్పష్టమవుతుంది ఎక్కడా భద్రత లేదన్న భయం వ్యాపింపజేయడమే ఉగ్రవాదుల లక్ష్యం. దేశంలో కూడా మతాల మధ్య చిచ్చు పెట్టడమే వారి టార్గెట్. వాళ్ల టార్గెట్ కు మనం చిక్కితే దేశం సర్వనాశనమే. ఇక వాస్తవ విషయంలోకి వస్తేకాశ్మీర్‌కి పర్యాటకం అవసరం కాదు, అది ఊపిరిలాంటిది. శిఖారా నడిపేవాళ్ల హృదయం, గుర్రపు సవారీ చేసే పిల్లవాడి కళ్లల్లో వెలిగే ఆశ, కహ్వా అమ్మే అమ్మాయి ఇంటికి వెళ్లీ అన్నం తినడం, ఇవన్నీ పర్యాటకంతోనే నడుస్తున్న జీవితం. ఒక్క రోజు లోనే వేలాది బుకింగ్‌లు రద్దయ్యాయి. ఆ భయం ఒక్కొక్కరి జీవనాన్ని తినేస్తుంది, ఉపాధిని నాశనం చేస్తుంది.కానీ ఇది ఉగ్రవాదుల ఉద్దేశపూర్వకమే. ఉగ్రవాదులకు ఇది యుద్ధం కాదు – ఇది వ్యూహం. వాళ్లకు ప్రాణాలు తీసినంతలో సరిపోదు – వాళ్లకు కావలసింది ఆర్థిక వ్యవస్థను కూల్చడం, ప్రజల మనోధైర్యాన్ని బద్దలు కొట్టడం, ఇంకా ముఖ్యంగా – నిరాశను పెంచడం. ఎందుకంటే నిరాశే వారి అస్త్రం. ఆకలి తట్టుకోలేని కుటుంబం, భవిష్యత్తు కనిపించని యువకుడు, ప్రభుత్వానికి అందని చివరి ఊరిని చూసినప్పుడు – అదే సమయం తీవ్రవాదులు తమ ప్రచారంతో వచ్చేది. వాళ్లు ఆశ చూపుతారు అక్కడి అపార్థంలో, స్నేహం చూపుతారు అక్కడి ఒంటరితనంలో, ప్రతీకారం చూపుతారు అక్కడి బాధలో. మతం పేరుతో కాదు... అవకాశం లేని స్థితిలో పుట్టే కోపంతో తీవ్రవాదం మొదలవుతుంది.అందుకే ఇది మతం గురించి కాదు అని అర్థం చేసుకోవాలి. ఉగ్రవాదానికి మతం ఉండదు. అది భక్తి మీద కాదు, విభజన మీద ఆధారపడుతుంది. మనం ఒకరిపై మతం పేరుతో ఆరోపణలు వేస్తే, వాళ్ల విజయానికి మనమే దారి తీయడం. మన బాధను సంఘీభావంగా మార్చాలి. కాశ్మీర్ పట్ల మనం ఒక్కటిగా నిలబడాలి. ఇది కేవలం కన్నీటి మాటల సమయం కాదు – ఇది చర్య తీసుకోవాల్సిన సమయం. మనం మళ్లీ ఆ విశ్వాసాన్ని కాశ్మీర్‌కు ఇవ్వాలి. మనం పర్యాటకాన్ని ప్రోత్సహించాలి, ప్రజలకు ఉపాధి కల్పించే మార్గాలు తలచుకోవాలి, చదువు, ఉద్యోగం, సమానత్వాన్ని తీసుకురావాల్సిన విధానాలపై ప్రభుత్వాన్ని వత్తిడి చేయాలి. ఈ విషాదాన్ని సోషల్ మీడియా వాదనలతో పాడు చేయకూడదు. మనం మన బలం చూపించాలి – మన ఐక్యత, మన దృఢత, మన శాంతితో. ఈ భయం మన కథను రాయదు.మన కాశ్మీర్‌ను మేము వదలము. ఇంకా బలంగా పట్టుకుంటాము. మీరు మమ్మల్ని విడదీయలేరు. మేము ఒకటిగా ఉంటాం. మీ భయం కన్నా పెద్దదిగా మన ఐక్యత నిలుస్తుంది. పాకిస్తాన్ ఉగ్రవాది కుక్కలు ఎవరు వారిని చెండాడండి. మాతృభూమి యుద్ధంలో నేను సైతం అంటూ దిగడానికి సిద్ధంగా ఉన్నాను. నా ముస్లిం సహోదరులు కూడా దేశం మెంటే రావాలి. భారత్ మాతాకీ జై..! రామ్ రాబర్ట్ రహీం అందరూ ఒకటే.. దేశం జోలికి వస్తే ఊరుకునే పరిస్థితి ఉండదు శత్రువును అంతమొందించడం ఖాయం.. ఆ యుద్ధంలో మేము ప్రథమంగా నిలవడం ఖాయం. దేశమాత సేవకు ముస్లింలు సిద్ధంకండి. ఎవరో చెబితే దేశ సేవ చేయాల్సిన కర్మ మనకు పట్టలేదు స్వచ్ఛందంగా దేశమాత సేవకు తరలి వెళ్దాం.. ఉట్టి మాటలు కట్టిపెట్టి గట్టిమేలు దేశం కోసం తలపెడదాం.. దేవుడు ఒక్కడే అది రామ్ అయినా రహీం అయినా..! ఇది నా అభిప్రాయం **ఎవరేమనుకున్న ఐ డోంట్ కేర్..** ఈ దేశంలో పుట్టాము ఈ దేశం కోసమే ప్రాణాలు అర్పిస్తాం. భారత ప్రభుత్వం ప్రధాని మోడీ తీసుకునే ఏ నిర్ణయమైనా దేశ పౌరులుగా స్వీకరిస్తాం మీ వెంటే మేముంటాం..



సీనియర్ జర్నలిస్ట్
ఎండి ఖాజాపాషా (కేపీ)
షాద్ నగర్, రంగారెడ్డి జిల్లా
ఇంటి నెంబర్
18-527/5/1
తెలంగాణ రాష్ట్రం

---

## బస్తి సమస్యలను తక్షణం పరిష్కరింప చేస్తా...

**- పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రారెడ్డి**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలో నెలకొని ఉన్న ప్రతి సమస్యను స్థానిక ఎమ్మెల్యే ఆడకేపూడి గాంధీ, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని పాపిరెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. బస్తీలోని బి.బ్లాక్ రోడ్ నెంబర్ 1 , 2 లలో భూగర్భ డ్రైనేజీ పెండింగ్ పనులు, అదే విధంగా సి.బ్లాక్ రోడ్ నెంబర్ 5 లో మంచినీటి కొరత ఏర్పడడంతో శుక్రవారం సంబంధిత అధికారులకు సమస్యను వివరించగా వారు ఆయా ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు . త్వరలోనే భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను , మంచినీటి సమస్యను పరిష్కరింప చేస్తామని బస్తి వాసుల సమక్షంలో తెలిపారు. కార్యక్రమంలో జలమండలి అధికారి సతీష్ తో పాటుగా రవీందర్ రెడ్డి. చింటూ. బస్తీ నేతలు ఆడెపు ప్రభాకర్ ప్రకాష్ నరసింహ బాల నరసింహ రాజేందర్ రమేష్ మనోజ్ సుబ్బారావు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ జెండా చేతపట్టు, రజతోత్సవ సభ బాట పట్టు

**- ఛలో వరంగల్ సభకు భారీగా తరలి రండి...**

**- కుకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** బిఆర్ఎస్ జెండా చేతపట్టు కొని రజతోత్సవ సభ బాటపట్టి ఛలో వరంగల్ సభకు భారీగా తరలి రావాలని కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవ జెండాకు వందనం సమర్పించి వరంగల్ ఎల్కతుర్తి వద్ద జరిగే "రజతోత్సవ సభకు"నియోజకవర్గంలో జనసమీకరణ, బస్సుల రూట్ మ్యాప్ కో ఆర్డినేషన్ చేయడం కోసం సతీష్ అరోరా ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు.డివిజన్లు కు ఓల్డ్ బోయినపల్లి భోగాది దినేష్ నాయుడు, బాలానగర్ – టి. వీరాంజనేయ చారి, బొట్టు విష్ణు, ఫతేనగర్ – మొలుగు తిరుపతి రావు, శ్రీనివాస్, మూసాపేట – ఇ సర్వేశ్వరరావు (నాని), అల్లాపూర్ – రావెల్ షా, బాలాజీనగర్ – పాతూరి గోపి, కె పిహెచ్ బీ – జన్ను సాయి శ్రీనివాస్, కూకట్ పల్లి – బి సురేష్ కుమార్, బేగంపేట రాధాకృష్ణ లను నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం...



**పెద్దపెల్లి:** సుల్తానాబాద్ మండలం సాంబయ్యపల్లి శివారులోని గర్రెపల్లి చెరువులో గుర్తు తెలియని మహిళ(40-45) మృతదేహం శుక్రవారం లభ్యమైంది. ఎస్సై శ్రావణకుమార్ తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని మహిళ మృతదేహం కుళ్లిన స్థితిలో ఉండగా జిన్స్ ప్యాంటు, ఒకదానిపై ఒకటిగా మూడు షర్టులు వేసుకొని ఉందని, ఆమె ప్యాంటు జేబులో మధ్యప్రదేశ్ కు చెందిన లేఖన్ సింగ్ పేరుతో కలిగిన పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన డెబిట్ కార్డు లభించింది. ఎవరైన ఆచూకి తెలిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ లేదా ఎస్సై సెల్ నెంబర్ 8712656511కు సమాచారం అందించాలన్నారు.

## ఆర్యవైశ్య కమిటీ ప్రమాణ స్వీకారం

మంథని:ఏప్రిల్ 15: శుక్రవారం రోజున ఆర్యవైశ్య కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఆర్యవైశ్య కమిటీ అధ్యక్షులుగా ఎల్లంకి వంశీధర్, జనరల్ సెక్రటరీగా కే శెట్టి రమేష్, ట్రెజరర్ గా రాగంటి మనోహర్ ఎన్నికయ్యారని ఒక ప్రకటనలో వారు తెలియజేశారు.





## పెహల్గావ్ దాడికి నిరసనగా కేపిహెచ్బి కాలనీలో కొవ్వొత్తుల నిరసన ప్రదర్శన...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పహల్గమ్ పర్యాటకులపై జరిగిన దాడికి నిరసనగా చత్రపతి ధర్మరక్షణ సేన కర్ర వేణుగోపాల ఆధ్వర్యంలో కెపిహెచ్బి రోడ్ నెంబర్ వన్ గాంధీ విగ్రహం నుంచి రెమిడీ హాస్పిటల్ వరకు కొవ్వొత్తుల నిరసన ర్యాలీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని, కాల్పులు జరిపిన ముష్కరుల దిష్టిబొమ్మను దహనం చేసి, కొవ్వొత్తులు వెలిగించి ఉగ్రవాదుల దాడులలో మృతి చెందిన పర్యాటకులకు నివాళులు అర్పించారు. రాజేశ్వరరావు మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామనీ, దీనిని పాకిస్తాన్ పిరికిపంద చర్యగా భావిస్తు ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చే ఎవరైనా సరే ఇక ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ దేశంలో ఉండే అర్హత కూడ వారికి లేదనీ, అలాగే వారు కూడ ఇలాంటి పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుందనీ ఉగ్రవాదానికి మానవత్వం జాలి, దయ ,కరుణ కులం, ఉండవనీ అందరూ తెలుసుకోవాలని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశం సుభిక్షంగా సురక్షితంగా ముందుకు సాగుతున్న వేళ ఇలాంటి దుశ్చర్యకు పాల్పడి మన యొక్క ధైర్యాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారనీ కానీ వారి ఆటలు ఇక సాగవనీ మన శత్రువులకు బుద్ధి చెప్పాలంటే ఈ దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు తమ స్వలాభం కోసం చూడకుండ, పార్టీలకతీతంగా దేశం కోసం ధర్మం కోసం ముక్తకంఠం తో ఈ దుశ్చర్యను ఖండించి ఉగ్రవాదం పట్ల నిరసన తెలపాలని అన్నారు. మన ఐక్యమత్యమే మనకు బలంఅని, మనమందరం ఒకే మాట మీద ఉంటూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశాభివృద్ధికి సహకరిద్దాం అని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కూకట్ పల్లీ బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యంజల పద్మయ్య, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, బిజెపి నాయకులు , కార్యకర్తలు , యువకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అసత్యాలు మానుకుని గౌరవం నిలుపుకోండి: మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి

**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి) :**మీరు సత్యాలు మాట్లాడితేనే ప్రజలు మిమ్మల్ని గౌరవిస్తారని గౌరవనీయమైన కుటుంబం నుండి వచ్చిన కర్రి శేషారత్నం అసత్యాలు మాట్లాడి తమ విలువ తగ్గించుకోవద్దని అనపర్తి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి హితవు పలికారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రం "అనపర్తి" వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ మీరు రాజకీయంగా ఎదగాలని మేము కోరుకుంటున్నామని దానికి తగినట్లుగా మీ పరిధిలో బాధ్యతాయుతంగా ఉండాలని మీ కుటుంబ పరువును దిగజార్చే విధంగా ప్రవర్తించవద్దని మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి మాజీ జడ్పిటిసి శేషారత్నంకు సూచించారు.తప్పుడు ఆరోపణలు మానుకొని ఎన్నికల ముందు "సూపర్ సిక్స్" పేరుతో ఇచ్చిన హామీలు అమలవుతున్నాయో ఇంటింటికి వెళ్లి ప్రజాభిప్రాయం తెలుసుకుని రాజకీయ నేతగా మీ కర్తవ్యాలను నిర్వర్తించండని మాజీ ఎమ్మెల్యే సత్తి శేషారత్నానికి సలహా ఇచ్చారు. డైవర్షన్ రాజకీయాల కోసం అసత్యాలు సత్యాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తూ నన్ను,నా కుటుంబాన్ని లచ్చింగా చేసుకుని వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఘాటుగా స్పందించి మరెన్నో ఆరోపణలు చేశారు.




## జెబిఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో
# మాదక ద్రవ్యాల నివారణ మీద అవగాహన

- **ముఖ్య అతిధిగా పాల్గొన్న డీఎస్పిలు హరి చంద్రారెడ్డి మరియు సుబ్బా రామి రెడ్డి**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** మొయినాబాద్ మండలం భాస్కర్ నగర్ లో గలాజెబిఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో జేబీర్ ఆర్కిటెక్చర్ కళాశాలలో మాదక ద్రవ్యాల నివారణ అవగాహన కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగాడిఎస్పీ హరిచంద్రా రెడ్డి మరియు సుబ్బా రామిరెడ్డి మొయినాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు జేబీర్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషనల్ సొసైటీ డైరెక్టర్ మరియు జోగిన్ పల్లి బీఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి వెంకట రమణ రెడ్డి జేబీర్ ఆర్కిటెక్చర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. సునీల్ కుమార్ జేబీఆర్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా.జెవిసి శర్మ మెడికల్ కళాశాల సిఏఓ మాజీ డిఎస్పి కె యాదయ్య జోగిన్ పల్లి బీఆర్ ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టివిఎస్ అరుణ్ మూర్తి యాంటీ రాగ్గింగ్ కోఆర్డినేటర్ డా రవి కుమార్ సాక్ కోఆర్డినేటర్ పి వై రమేష్ యాంటీ డ్రగ్ అబ్యూస్ కోఆర్డినేటర్ వి ప్రత్యుష ఎన్సిసి కోఆర్డినేటర్ గంగారాం సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారుముఖ్యఅతిథిగా పాల్గొన్న డి.ఎస్.పి



హరిచంద్ర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ అమూల్యమైన బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని వాటిని ప్రేరేపిస్తున్న వారి ఉచ్చులో పడకూడదని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. జెబిఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ డా. బి వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బానిసలు అయితే తల్లిదండ్రులు ఎంతో ఆవేదనకు గురి అవుతారని మరియు కుటుంబాలు విచ్చినమవుతాయని విద్యార్థులకు హితబోధ చేశారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో మరియు జెబిఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగినది జెబిఆర్ ఎడ్యుకేషన్





సొసైటీ కళాశాలలయాంటీ డ్రగ్ అబ్యూజ్ అవేర్నెస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సెల్ వెల్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం: ఎంఎల్ఏ మాధవరం కృష్ణారావు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** సెల్ వెల్ ఫౌండేషన్ పేద ప్రజలకు అండగా ఉంటూ మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఉచితంగా కుట్టు శిక్షణ కార్యక్రమం చేపట్టడంతో పాటు శిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్ లను అందించడం అభినందనీయమని కూకట్పల్లి ఎం ఎల్ ఏ మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కెపిహెచ్బి కాలనీ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయంలో ఆలయ చైర్మెన్ చెరుకు కుమారస్వామి ఆధ్వర్యంలో సెల్ వెల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుబ్బారావు సహకారంతో నిర్వహించిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి మహిళలు కుట్టు శిక్షణ కార్యక్రమంలో కుట్టిన పలు వస్త్రాలను, నూతన డిజైన్ డ్రెస్ లను పరిశీలించారు. అనంతరం శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు, మిషన్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుబ్బారావు అందిస్తున్న సేవలను అభినందించారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు



చేపట్టాలని, మిషన్ల పంపిణీ కార్యక్రమానికి తనవంతు సహకారం అందిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటికే సుమారు ఆరువేల మందికి కుట్టు మిషన్ శిక్షణ ఇస్తున్నామని, నేర్చుకున్న వారికి ఉచితంగా మిషన్లను కూడా అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని మహిళలందరికి ఉపయోగపడేలా సుమారు నాలుగువేల గజాల స్థలాన్ని కూడా ఎంపిక చేసి కేటాయింపుకు కలెక్టర్ కు లేక రాయడం జరిగిందన్నారు. స్థలం కేటాయింపు జరిగితే మహిళకు మంచి భవనం నిర్మించి అందులోనే మహిళా బ్యాంక్ కూడా ఏర్పాటు చేసి పలు ఉపాధి శిక్షణ కార్యక్రమాలను అందించి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. దురదృష్ట వశాత్తు బీ ఆర్ ఎస్ ప్రభుత్వం రాలేదని, ఇప్పుడున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో తప్పకుండా స్థలాన్ని కేటాయించి మహిళలకు భవనం నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు బొడ్ల గోపాల కృష్ణ, కృష్ణమూర్తి, స్థానిక నాయకుడు కచిన్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్త లోకలను రక్షించే త్రిశక్తి

- **బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**
- **చారిత్రక నవలా చక్రవర్తి డాక్టర్ ముదిగొండ శివప్రసాద్ చే "త్రిశక్తి వైభవం" పై ప్రత్యేక చర్చ**

త్రిశక్తి అంటే మహాకాళి (పార్వతి), మహా సరస్వతి మరియు మహాలక్ష్మి అనే మూడు దేవతలను కలిపి ఒక పేరనీ. ఈ మూడు దేవతలు ఇచ్ఛాశక్తి (ఆశించే శక్తి), జ్ఞానశక్తి (జ్ఞానాన్ని ఇచ్చే శక్తి), మరియు క్రియాశక్తి (క్రియలు చేసే శక్తి)లకు ప్రతిరూపాలుగా పరిగణించబడతారనీ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, షాద్ నగర్ సీనియర్ నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అన్నారు. సంస్కృతి సర్వ భూమ చారిత్రక నవలా చక్రవర్తి డాక్టర్ ముదిగొండ శివప్రసాద్ త్రిశక్తి వైభవం ప్రత్యేక చర్చను ఏర్పాటు చేశారు. శుక్రవారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరా గాన సభలో జరిగిన త్రిశక్తి వైభవం ప్రత్యేక చర్చ కార్యక్రమానికి బిజెపి నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. లోకాన్ని అన్ని విధాల పాలించే త్రిశక్తి ఈ మూడు దేవతలు సమస్త లోకాలకు రక్షించేవారనీ వివరించారు. మరియు దుష్ట శక్తులతో పోరాడేవారు, మరియు జ్ఞానాన్ని అందించే వారు అని త్రిశక్తి యొక్క మహాత్యం ఎంతో గొప్పదని కొనియాడారు. ప్రతి దేవత యొక్క ప్రత్యేకత ఒక రకంగా ఉంటుందని పేర్కొన్నారు.పార్వతీ మాత (మహాకాళి) దుష్ట శక్తులను సంహరిస్తుంది, మహాలక్ష్మి సమస్త లోకాలకు



రక్షించగలదనీ మరియు మహా సరస్వతి జ్ఞానాన్ని ప్రసాదిస్తుందనీ ఈ సందర్భంగా ఈ చర్చలో పేర్కొన్నారు. త్రిశక్తివైభవం అనేది మానవ జీవితంలో ముఖ్యమైన మూడు శక్తులైన ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, మరియు క్రియాశక్తిల యొక్క శక్తివంతమైన సమ్మేళనాన్ని సూచిస్తుందన్నారు. ఈ భావన హిందూ తత్వశాస్త్రం, తంత్రశాస్త్రం, మరియు శాక్త సంప్రదాయాలలో ముఖ్యంగా కనిపిస్తుందన్నారు. త్రిశక్తి వైభవం పై డాక్టర్ ముదిగొండ శివప్రసాద్ కులంకుశంగా మాట్లాడారు. ఈ సభలో సినీ సరాగాలు అందరిని ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయని శ్రీ వర్ధన్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా పలువురిని సత్కరించారు. కార్యక్రమంలో గాయని గాయకులు మంచి గీతాలపనలతో సభను రక్తి కట్టించారు. మోహన్ ట్రస్ట్ సమర్పించిన ఈ కార్యక్రమంలో మోహన్ ట్రస్ట్ అధ్యక్షులు పిఎంకె గాంధీ, చింది బద్రినాథ్, డా. మద్దిపట్ల విశ్వనాథ్, మునిరాజమ్మ, సాధనాల వెంకట స్వామి నాయుడు, అనిత కీర్తి, రవి మన్యు, ఎస్. సురేష్ రెడ్డి, శశిబాల, అనూష, భాగ్యలక్ష్మి, శ్రీ సిరి, కె.రవిప్రసాద్, ప్రేమారెడ్డి పోలా శ్రీనివాస్, కటకం భాస్కర గుప్తా, ఎం.





రవియాదవ్, వడ్లకొండ వెంకట్రావు, కె.బి. శ్రీధర్ వంశీ కృష్ణ, డా. మహేష్ చంద్ర భరద్వాజ్, భీమన ముద్దు కృష్ణమ నాయుడు, ఆనంద్ సూరి, జె. శ్రీవిద్య, ఉదయ లక్ష్మి, సెల్వరాజ్, గాయనీ గాయకులు డా. వైఎస్. రామకృష్ణ, గంటి రామకృష్ణ, బి.ఎస్. చక్రవర్తి కె.శ్రీనివాసరావు, వి.వెంకటేశ్వర్లు, స్వర కళ్యాణి, రాధికా శర్మ పి.వి.లక్ష్మి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ లోని పహల్గాం ముష్కరుల దాడికి నిరసనగా సగర యువజన సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన శాంతి ర్యాలీ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కాశ్మీర్లోని పహెల్గాం లో పాకిస్తాన్ ముష్కరుల దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తీవ్రవాదులను తరిమికొట్టేందుకు దేశ ప్రజలంతా ఐక్యం కావాలని సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం పహల్గవంలో జరిగిన ముస్కరుల దాడికి నిరసనగా జగద్గిరిగుట్ట సగర యువజన సంఘం ఆధ్వర్యంలో వెంకటేశ్వర నగర్ లో గల సగర సంఘం కార్యాలయం నుండి శాంతి ర్యాలీ కోతుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పరి శేఖర్ సాగర్ హాజరై మాట్లాడారు. పహేల్గామలో పర్యాటకులపై



ముష్కరులు విచక్షణారహితంగా దాడి చేసి ఎంతోమంది అమాయకుల ప్రాణాలను బలిగొనడం హేయమైన చర్యగా అభివర్ణించారు. పాకిస్తాన్ ముష్కరులు భారతీయులపై రెచ్చగొట్టే విధంగా గతంలో కూడా ఎన్నో సంఘటనలు చేపట్టడం జరిగిందని దేశ ప్రజలంతా ఇలాంటి సంఘటనలను తిప్పి కొట్టేందుకు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. తీవ్రవాద దేశమైన పాకిస్థాన్ ను ఉగ్రవాదులను తరిమికొట్టేందుకు కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. జగద్గిరిగుట్ట సగర యువజన సంఘం పెహల్గాం సంఘటనకు నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన శాంతి ర్యాలీ నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం సగర మహిళా సంఘం తోపాటు రాష్ట్ర నాయకులు రాష్ట్ర యువజన సంఘం నాయకులు ప్రాంతీయ సంఘాల నాయకులు గ్రేటర్ సంఘాల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రక్తకొరత లేని సమాజం కోసం పాటుపడాలి: డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్



**రాయచోటి ఏప్రిల్ 26:-** కుటుంబ సభ్యులలో ఎవరికైనా అత్యవసరంగా బ్లడ్ అవసరం అన్నప్పుడు ఎంతసేపు బయట వాళ్ళని వీళ్ళని అడగటం కాదు మనకు రక్తదానం చేయడానికి అవకాశం ఉంటే మన వంతు బాధ్యతగా ముందుగా మనమే ముందుకు రావాలి రక్తదానం చేయడానికి అది ప్రతి ఒక కుటుంబ సభ్యుడి ముఖ్య ప్రధమ బాధ్యత మనకు రక్తదానం చేయడానికి అవకాశం లేకపోతే అప్పుడు తప్పకుండా ఇతరుల సాయం అడగాలని డాక్టర్ మొయినుద్దీన్ తెలిపారు శనివారం రాయచోటి టౌన్ జగదాంబ సెంటర్‌కి చెందిన ఒక్క డైయాలాసిస్ పేషెంట్ కు అత్యవసర పరిస్థితిల్లో(A+) రక్తం కావలి అని ప్రముఖ సంఘ సేవకులు హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ ఇలియాజ్ అనే యువకులు చే రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు.దయచేసి మిత్రులందరికీ నా యొక్క విజ్ఞప్తి ప్రస్తుతం వేసవికాలం అనేది మొదలైంది దాని కారణంగా ప్రస్తుతం ఇప్పుడు ఉన్న పరిస్థితులలో పాజిటివ్ బ్లడ్ గ్రూప్స్ కూడా బ్లడ్ సెంటర్స్ లో లేని పరిస్థితి రక్త కొరత అనేది చాలా అధికంగా ఉంది బ్లడ్ సెంటర్స్ లో రక్త నిలువలు అనేవి సరిగ్గా లేక చాలామంది పేషెంట్స్ చాలా ఇబ్బంది పడుతున్న పరిస్థితి దయచేసి అందరూ మంచి సేవా దృక్పథంతో ఈ యొక్క బ్లడ్ సమస్యను అర్థం చేసుకొని ఈ వేసవికాలంలో స్వచ్ఛందంగా సేవా దృక్పథంతో ముందుకు వచ్చి తమకి దగ్గర్లో ఉన్న బ్లడ్ సెంటర్స్ కి వెళ్ళి స్వచ్ఛందంగా రక్తదానం అనేది చేయాలని డాక్టర్ మొయినుద్దీన్ వారి సిబ్బంది తెలిపారు

# మలేరియా రహిత సమాజం కోసం పాటుపడదాం



**పత్తికొండ ఏప్రిల్ 25:-**మనతోపాటు మన పరిసర ప్రాంతాలలో దోమలు వృద్ధి చందకుండా, వాటి నిర్మాణ కోసం కృషి చేసి మలేరియా రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడదామని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ రఘురామిరెడ్డి, డాక్టర్ సుజాత అన్నారు. శుక్రవారం కర్నూలు జిల్లా పత్తికొండలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ అధ్యర్యములో పత్తికొండ డిగ్రీ కళాశాల నుండి అంబేడ్కర్ సర్కిల్ వరకు ప్రపంచ మలేరియా దినోత్సవం పై ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘురామిరెడ్డి మాట్లాడుతు "మలేరియా అంతం మనతోనే" మలేరియా రహిత సమాజాన్ని నిర్మిద్దామని తెలియజేశారు.దోమలు పుట్టకూడదు దోమలు కుట్టకూడదు అనే నినాదంతో ,ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని,ఆడ అనాఫిలిస్ దోమ ద్వారా మలేరియా చలి, వణుకు తో కూడిన జ్వరకు వస్తాయని, వెంటనే రక్త పరీక్ష చేయించుకుని మందులు వాడాలని, దోమలు పెరగకుండా నీటి నిల్వలు లేకుండా చూడాలని,ఇంటి పరిసరాలలో రోళ్ళు, టైర్లు, కొబ్బరి బొండాలు, టెంకాయచిప్పలు, ప్లాస్టిక్ వస్తువులు లేకుండా చూడాలని, ఫ్రైడే డ్రైడే పాటించాలని, సాయంత్ర పూట వేపాకుపొగ వేసుకొనవలెనని స్లోగన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు, ఆరోగ్య పర్యవేక్షకులు రవికుమార్,ప్రకాష్, వరలక్ష్మీ,ఉమామహేశ్వరి,అరోగ్య కార్యకర్తలు చాముండేశ్వరి, శంకరమ్మ, కలావతి, చైతన్య,వసుంధర, లక్ష్మీనరసమ్మ,రుద్రమ్మ, పుష్పాంజలి,లలిత, సుప్రియ,గౌషియభాను,ఐసీటీసీ సిబ్బంది కర్రెన్న , సురేష్, క్షయ ల్యాబ్ సూపర్వైజర్ మమత మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** గత ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల పాలు చేసి ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి వేసిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకపక్క ఆర్థికంగా రాష్ట్రాన్ని బలోపేతం చేయాలని, మరొక పక్క మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం అనపర్తి ప్రైవేట్ కల్యాణ మండపంలో వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్, బీసీ కార్పొరేషన్, ఈ డబ్ల్యూ ఎస్ సహకారంతో అనపర్తి నియోజకవర్గ మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు. తొమ్మిది నెలల కాలంలో నియోజకవర్గంలో ఇప్పటివరకు 90 కోట్ల విలువ చేసే అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని అదేవిధంగా ఆర్ అండ్ బి రోడ్లు ఈ విధంగా అభివృద్ధి చేశామో అందరికీ తెలుసని ఎమ్మెల్యే నల్లమిల్లి చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలు కానీ గతంలో జరిగిన నవరత్నాల విషయంలో కానీ, అభివృద్ధి కార్యక్రమాలపై కానీ, సంక్షేమ కార్యక్రమాలపై కానీ వీటన్నిటిపై ప్రతి కూటమి నాయకుడు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డికి తెలుపుతున్నాని ఎమ్మెల్యే అన్నారు. అదేవిధంగా శిక్షణా తరగతులు 60 రోజులపాటు జరుగుతాయని కనుక మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని అధికారులకు ఎమ్మెల్యే నల్లమిల్లి సూచించారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), మాజీ జెడ్పీటీసీ కర్రి శేషారత్నం,ఓగిరెడ్డి రాధ, సూర్యకుమారి, ఎంపీడీవో రామకృష్ణారెడ్డి, తహసిల్దార్ అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.



# టూరిస్టులపై దాడి పిరికి పంద చర్య

**● డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కదిరి ప్రసాద్ గౌడ్**



**కడప ఏప్రిల్ 25 :-** జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో టూరిస్టులపై జరిగిన ఉగ్ర దాడి పిరికి పంద చర్య అని డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కదిరి ప్రసాద్ గౌడ్ విమర్శించారు. స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ దాడిలో 30 మంది చనిపోవడం, మరికొంత మంది గాయపడటం తనను తీవ్రంగా కలిచి వేసిందని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. దాడిలో మరణించిన వాళ్లలో ముగ్గురు తెలుగు వాళ్లు ఉండటం అత్యంత బాధాకరం అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలవాలని డిమాండ్ చేశారు. అలాగే ఉగ్రవాదంపై పోరుకు యావత్ దేశం కలిసి కట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా, అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోకుండా కేంద్ర, ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. ఈ దుర్ఘటన దేశంలో శాంతి భద్రతల వైపల్యానికి పరాకాష్ట. దేశంలో శాంతిభద్రతలు గాలికొదిలేసి రాష్ట్ర ప్రభుత్వాలు కూల్చే పనిలో హోం మంత్రి అమిత్ షా బిజీగా ఉన్నారు. ఈ దుర్ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ సిగ్గుతో తలదించుకొని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి.

# నాటు సారా తయారీ,విక్రయాలపై ఉక్కు పాదం మోపండి

**● అన్నమయ్య జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా తయారు చేద్దాం**

**● ఉమ్మడి కడప జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజ్**



**రాయచోటి ఏప్రిల్ 25:-** నాటు సారా తయారీ విగ్రహాలపై ఉక్కు పాదం మోపడం ద్వారా అన్నమయ్య జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా తయారు చేద్దామని ఉమ్మడి కడప జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజ్ పిలుపునిచ్చారు.శుక్రవారం రాయ చోటి పట్టణంలోని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో దినము అన్నమయ్య జిల్లా పరిధిలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నాటు సారా తయారీ,విక్రయాలను నియంత్రించడంలో భాగంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నవోదయం 2.%వా% కార్యక్రమంలో ద్వారా అన్నమయ్య జిల్లాలో నాటుసారా తయారీ,విక్రయాలను పూర్తిస్థాయిలో నియంత్రించడంతో పాటు నేరస్థులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అన్నమయ్య జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా మార్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రధానంగా జిల్లాలో నాటుసారా ప్రభావితం గల వాయల్పాడు,మదనపల్లి,మొలకల చెరువు,పీలేరు ప్రాంతాలలో కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా జిల్లాను నాటుసార రహిత జిల్లాగా మార్చేందుకు అవకాశం ఉంటుందన్నారు.అలాగే నాటుసారా ప్రభావిత ప్రాంతాలలో పాత నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు అటువంటి వారిని బైండోవర్ చేయడమే కాకుండా పీడి యాక్ట్ అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ల అధికారులకు సూచించారు.అంతేగాక నాటుసారా తయారు చేసే ప్రాంతాలను గుర్తించేందుకు అవసరమైతే డ్రోన్ కెమెరాల సాంకేతకతను కూడా వినియోగించుకోవాలన్నారు.అలాగే ఆయా స్టేషన్ స్టేషన్ ల రికార్డులను సక్రమంగా అమలు చేయడమే కాకుండా సిబ్బంది పనితీరును కూడా మెరుగుపడాలన్నారు. అలాగే నాటు సారా ప్రభాస్ ప్రాంతాలలో విస్తృతంగా దాడులు చేపట్టి నాటు సారా తయారీ,విక్రయాలను నియంత్రించడంతో పాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం ఊటను కూడా ధ్వంసం చేయాలని,నేరస్తులపై కేసులు నమోదు చేయాలని ఆయన సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఉమ్మడి జిల్లా అసిస్టంట్ కమిషనర్ చంద్ర శేఖర్ రెడ్డి,అన్నమయ్య జిల్లా జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్ మధుసూదన్,అసిస్టంట్ సూపరింటెండ్ జోగేంద్ర, అన్నమయ్య జిల్లాలోని ఎక్సైజ్ స్టేషన్ లో అధికారులు పాల్గొన్నారు.

# సకాలంలో రాయితీలను అందించి పరిశ్రమలను ఆదుకోండి



**నంద్యాల ఏప్రిల్ 25:** 2021 నుంచి ఇప్పటివరకు అంటే దాదాపు 5 సంవత్సరాల నుండి గత ప్రభుత్వం కావచ్చు ఈ ప్రభుత్వము కావచ్చు ప్రభుత్వం నుంచి అందాల్సిన రాయితీలను ప్రజా ప్రతినిధులు గాలికి వదిలేశారు సకాలంలో రాయితీలు అందకనే పరిశ్రమల నిర్వాహకులు ఉపయోగాలు ఉంటాయి ఏ జిల్లాలో లేని విధంగా నంద్యాల జిల్లాలో అధికంగా పరిశ్రమలు ఉన్నాయి వీటిలో ఇప్పటివరకు 60 శాతం పరిశ్రమలు ఆర్థిక ఇబ్బందుల వల్ల మూతపడ్డాయి వీరిలో ఎక్కువ శాతం ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాల వారే వీరికి ఉన్నదంతా పెట్టుబడులు పెట్టి సకాలంలో వీటికి రాయితీలు అందించకపోవడం వల్లే అధిక బారమై అప్పులపాలై పరిశ్రమము మూతపడటానికి కారణాలు అవుతున్నాయి వీరికి సకాలం లో రాయితీలు అంది ఉంటే మా వర్గాలకు ఆర్థిక ఇబ్బందులు ఉండేది కాదు పరిశ్రమలు మూతపడేవి కాదు ,ఇప్పుడున్న అధికార రేట్లల్లో కరెంట్ బిల్లు కావచ్చు జీఎస్టీ బిల్లు కావచ్చు రాయల్టీల్ బిల్ కావచ్చు ట్రాన్స్పోర్ట్ బిల్లులు కావచ్చు ఏది ఏమైనా పరిశ్రమల నిర్వాహకుడు పై ఆర్థిక భారం పడుతుంది అటు కేంద్ర ప్రభుత్వం కావచ్చు గత ప్రభుత్వం కావచ్చు ఇప్పుడున్న ప్రభుత్వాలు కావచ్చు వీరు కేవలం పరిశ్రమలో ప్రోత్సహిస్తామని వట్టి మాటలు చెబుతున్నారు గాని సకాలంలో సహా సహరించడం లేదు కావున ఇప్పటికైనా మేల్కొని పరిశ్రమలను ఆదుకోండి ఈ పరిశ్రమల వల్ల కేవలం పరిశ్రమల నిర్వాహకుడే కాదు ఒక్కో పరిశ్రమ నుండి పదుల సంఖ్య నుండి వందల వేల సంఖ్య వరకు కుటుంబాలు ఆధారపడ్డాయి కావున పరిశ్రమ నిర్వాహకులకు ప్రోహ ప్రోత్సాహం కల్పించాలని కోరడమైనది అలాగే ప్రతి జిల్లాలో ప్రతి జిల్లాలోని మండల హెడ్ క్వార్టర్స్ సచివాలయంలోనూ ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలను వారికి అందే ఫలాలను పాంప్లెట్ ల ద్వారా గాని పోస్టల్ ద్వారా గాని అవగాహన కల్పించాలని కోరుతున్నాము చాలామంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సోదరి సోదరీమణులకు ప్రభుత్వాల నుంచి మనకు వచ్చే సౌకర్యాలు తెలియదు కావున మీరు చొరవ తీసుకొని ప్రతి సచివాలయంలోనూ ప్రతి మండల హెడ్ క్వార్టర్స్ లోను దీనికి సంబంధించిన పత్రాలను అందించేలా విజ్ఞప్తి చేస్తున్నాము

# రోగులకు అల్పాహారం పంపిణీ



**ఆదోని ఏప్రిల్ 25:-** ఆస్పత్రిలో వివిధ రకాల వైద్య సేవలు కోసం వచ్చే రోగులకు వారి బంధువులకు ప్రతి శుక్రవారం అల్పాహారం అందిస్తున్నట్లు ఏఐఎంఐఎం ఆదోని పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జునైద్ తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా స్థానిక ఏరియా ఆసుపత్రిలో అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఏఐఎంఐఎం సభ్యులతో కలిసి స్థానిక ఆసుపత్రిలో రోగులకు వారి బంధువులకు మధ్యాహ్న భోజనానికి సంబంధించి అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ జునైద్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం మా పార్టీ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎంఐఎం నాయకులు నాసిర్ హుస్సేన్, సద్దాం హుస్సేన్, అహ్మద్ హుస్సేన్, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవియన్స్ డే

**- జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్**

**కడప టౌన్ ఏప్రిల్ 25:-** పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు 'గ్రీవియన్స్ డే' నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు , ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది బదిలీలు, వ్యక్తిగత , స్పౌస్, చిల్డ్రన్స్ మెడికల్ సమస్యల గురించి జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరి ష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. సిబ్బ ందికి యొక్క ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబం ధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు.

# విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు రెంటాల: చిన్న పుల్లయ్య నేత్రదానం

**పులివెందుల ఏప్రిల్ 25:-** పట్టణం జొన్న వెంకటయ్య వీధి కి చెందిన విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు రెంటాల చిన్న పుల్లయ్య (76 సంవత్సరాలు) మరణించడం తో ఆయన భార్య వరదమ్మ, కుమారుడు పుల్లయ్య, కుమార్తె హరిత, కోడలు విజయ కుమారి, అల్లుడు శివ కుమార్ లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని నివాసం వద్దకు వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపడం జరిగింది. స్నేహిత అమృత హస్తం సేవాస మితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేసి అంధత్వం తో బాధ పడుతున్న అంధుల కు చూపు ఇచ్చే బృహత్కార్యం కోసం కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన 7093204537 లేదా 9966509364 లకు సమాచారం ఇచ్చి అంధ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు నేత్ర దానం చేసేం దుకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం లోని చలపతి, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# విద్యార్థులను సత్కరించి, అభినందించిన ఎమ్మెల్యే

**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో పెదపూడి మండలం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యున్నతమైన మార్కులు సాధించారు.ఈ సందర్భంగా శుక్రవారం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించి,అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్తి వెంకటరెడ్డి, ఇంకా పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## లింగాలలో ప్రపంచ మలేరియా దినోత్సవం ర్యాలీ



**లింగాల ఏప్రిల్ 25:-** ప్రపంచ మలేరియా దినోత్సవం ను పురస్కరించుకొని, లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అవగాహన కార్యక్రమం, ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డాక్టర్: సుభాషిణి మెడికల్ ఆఫీసర్, అధ్యక్షత వహించారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య హాజరై, మలేరియా వ్యాధి నివారణపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ జరగ్గా, అందులో వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు , అంగన్‌వాడీ కార్యకర్తలు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీలో దోమ కాటుకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలి, దోమకాటు ఆరోగ్యనికి చేటు, మంచి నీటిలోనే దోమ గుడ్లలు పెడుతాయి, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం కలిగించబడింది. ఇంటింటికీ వెళ్లి మలేరియా లక్షణాలు, రోగనిర్ధారణ, నివారణ చర్యల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ సందర్భంగా డాక్టర్ సుభాషిణి మాట్లాడుతూ:మలేరియా నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రతి ఇంట్లో శుభ్రత, నీటి నిల్వలపై జాగ్రత్తలు పాటించాలి. ఏ చిన్న లక్షణం కనిపించినా వెంటనే పరీక్షలు చేయించుకొని చికిత్స పొందాలి అని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమములో సి.హెచ్.ఓ. శివరాం పి.హెచ్.ఎన్. కుసుమ కుమారి, సూపర్ వైజర్ హాషియా బేగం, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ ఆరోగ్య కార్యకర్తలు , ఆశా కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.

## నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**రాయచోటి ఏప్రిల్ 25 :-** కాశ్మీర్లో పర్యాటకులపై జరిగిన దారుణ హత్యాకాండ కు నిరసనగా రాయచోటి న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఉదయం రాయచోటి పాత కోర్టు వద్ద జరగబోయే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాయచోటి బార్‌అసోసి యేషన్ అధ్యక్షులు ఎన్ ప్రభాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పి రెడ్డి భాషా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతి న్యాయవాది నల్లకోట్లు ధరించి కచ్చితంగా హాజరు కావాలని, న్యాయవాద గుమస్తాలు ప్రజా సంఘాలు ప్రజాస్వామ్యవాదులు పాల్గొని నిర సనకార్యక్రమాన్నివిజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఎనిమిది మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

### - 12 ఎర్రచందనం దుంగలు, ఒక మోటారు సైకిల్ స్వాధీనం

**రాయచోటి ఏప్రిల్ 25 :-** అన్నమయ్య జిల్లా వీరబల్లి అటవీ పరిధిలో 8మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి వారి నుంచి 12 ఎర్రచందనం దుంగలతో పాటు ఒక మోటారు సైకిల్ ను శుక్రవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఆర్ఎస్ఏఎస్టీఎఫ్) హెడ్ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గనిర్దేశత్వం లో ఆర్ ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ ఎస్ ఐ విశ్వనాథ్ టీమ్ స్థానిక ఎఫ్బీఓ అనిల్ కుమార్ తో కలసి గురువారం నుంచి అన్నమయ్య జిల్లా వీరబల్లి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. శుక్రవారం ఉదయం క్వారీ పాయింట్ వద్ద కొంతమంది వ్యక్తులు, ఒక మోటారు సైకిల్ తో కనిపించారు. వారిని పోలీసులు సమీపించే సరికి వాళ్ళు పారిపోవడానికి ప్రయత్నించారు. దీంతో అప్రమత్తమైన టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని చుట్టుముట్టి పట్టుకున్నారు. చుట్టు పక్కల వెతకగా సమీపంలోని 12 ఎర్రచందనం దుంగలు లభిం చాయి. పట్టిబడిన వారిని తమిళనాడుకు చెందినవారు గా గుర్తిం చారు. వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలిం చగా వారిని డీఎస్పీలు శ్రీనివాసులు రెడ్డి, షరీఫ్ లు విచారిం చారు. ఎస్ ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




## ఆదివారం జరిగే స్పందన సుబ్బరామిరెడ్డి సంతాప సభను జయప్రదం చేయాలి




**ప్రొద్దుటూరు ఏప్రిల్ 25:-** ఆదివారం జరిగే స్పందన సుబ్బరామిరెడ్డి సంతాప సభను జయప్రదం చేయాలని ప్రొద్దుటూరు స్వచ్ఛంద సేవా సంస్థల ఐక్య వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ నాగదస్తగిరిరెడ్డి, అడ్వకేట్ సి.వి. సురేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో వారు విలేఖరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ చాపాడు మండలం నక్కలదిన్నె గ్రామంలో జన్మించిన శెట్టిపల్లె సుబ్బరామిరెడ్డి డిగ్రీ పూర్తి చేసిన అనంతరం ప్రొద్దుటూరు కు మారి స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసి సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి స్పందన సుబ్బరామిరెడ్డి గా ప్రసిద్ధి చెందారని వివరించారు. ముఖ్యంగా మైదుకూరు రోడ్డు, తదితర ప్రాంతాల్లో ఆయన ఎన్నో చెట్లను నాటి వాటిని సంరక్షించి ప్రయాణీకులకు, బాటసారులకు ఎండ నుంచి ఉపశమనం కల్పించారని గుర్తు చేశారు. ప్రొద్దుటూరు పేరును స్వచ్ఛంద సేవా కార్యక్రమాల ద్వారా తెలుగు రాష్ట్రాల్లో వినిపించేలా చేశారని తెలిపారు. కావున అటువంటి గొప్ప వ్యక్తి సంతాప సభలో ప్రొద్దుటూరు ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు స్వచ్ఛంద సేవా సంస్థల ఐక్య వేదిక ప్రతినిధులు డాక్టర్ మురుకూటి సూర్యనారాయణ రెడ్డి (మురుకూటి ట్రస్ట్), శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి (స్పందన, శివోహం), గజ్జల వెంకటేశ్వర రెడ్డి (స్పందన), విష్ణు నారాయణ (శివోహం) పాల్గొన్నారు.

## దోమల అంతం మనతోనే పేరిట ర్యాలీ



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 25:-** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రం టిబి రోడ్ మరియు శ్రీరాములపేట నందు మలేరియా గురించి అవగాహన సమావేశంలు మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శివప్రసాద్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25 తేదిన ప్రపంచ మలేరియా దినోత్సవంగా జరుపుకొంటామని, అందులో భాగంగా ప్రతి సంవత్సరం ఒక థీమ్ ఇస్తారని అందులో భాగంగా ఈ సారి దోమల అంతం మనతోనే అనే నినాదంతో ముందుకు వెళ్లి అందరిలో మార్పు వస్తే మలేరియా అంతం అవుతుందని, ఆడ ఎనాఫిలస్ దోమల వలన మలేరియా వస్తుందని, మలేరియా రాకుండా వుండాలంటే దోమలు పుట్టకూడదని, ప్రతి ఇంటిలో మరియు వారి పరిసరాలలో నీటిలో వున్న లార్వను లేకుండా చేసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని, ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చేసుకోవాలని,దోమల వ్యాప్తి చెందకుండా చేసుకోవాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు, రేపేలంట్స్ వాడాలని, ఎవరికైనా జ్వరం వస్తే వెంటనే దగ్గరలోని ఆసుపత్రికి వెళ్లి రక్త పరీక్ష చేసుకొని తగిన చికిత్స తీసుకోవాలని, దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ జ్వరాలు వస్తాయి కావున ప్రజలు జాగ్రత్తగా వుండి ఆరోగ్యంగా వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారులు డాక్టర్ హిమ బిందు, డాక్టర్ పద్మిని, డాక్టర్ మోహన్ కాంత్, హెల్త్ ఎడ్యుకేటర్స్ వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, శోభా రాణి, సి ఓ లు సుబ్బారెడ్డి, నాగజ్యోతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ యువత ఉన్నతే సీఎం చంద్రబాబు లక్ష్యం: రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**విజయవాడ ఏప్రిల్ 25 : -** బీసీ యువత ఉన్నతే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. కార్పొరేట్ కు ధీటుగా సివిల్ సర్వీసెస్ శిక్షణా కేంద్రలో బోధనా సదుపాయలు కల్పించామన్నారు. విజయవాడలోని గొల్లపూడిలో ఉన్న బీసీ భవన్ లో బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సివిల్ సర్వీసెస్ శిక్షణ కేంద్రాన్ని మంత్రి సవిత శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె వంట గదిని పరిశీలించారు. అనంతరం అభ్యర్థుల విశ్రాంతి గదులను, బాత్ రూమ్ లను, పరిశీలించారు. అదే సమయంలో సీ సెట్ పరీక్ష జరుగుతున్న తరగతిని కూడా పరిశీలించారు. ఎంతమంది విద్యార్థుల పరీక్షకు హాజరయ్యారని కో ఆర్డినేటర్ సాగర్ ను అడిగి తెలుసుకున్నారు. పక్క గదిలో ఉన్న డిజిటల్ లైబ్రరీని సందర్శించి, అక్కడున్న పలువురు అభ్యర్థులతో మంత్రి సవిత మాట్లాడారు. స్టడీ మెటీరియల్ సరఫరా, అధ్యాపకుల బోధన, క్లాస్ ల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. భోజన సదుపాయం, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపైనా ఆరా తీశారు. బోధనతో పాటు కార్పొరేట్ శిక్షణా కేంద్రాలకు ధీటుగా డిజిటిల్ లైబ్రరీ, ఇతర సౌకర్యాలు కల్పించారని అభ్యర్థులు ఆనందం వ్యక్తంచేశారు.**మీరంతా ఏం చేస్తున్నారు...** వంటి గది, విశ్రాంతి గదులు అపరిశుభ్రంగా ఉండడంపై మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. రాత్రి భోజనం కోసం టామాటా, ఇతర కూరగాయాలు ఉదయమే కోసి సిద్ధం చేయడమే కాకుండా వాటిపై ఈగలు వాలుతుండంపైనా, ఆ పక్కనే వాడుక నీరు ఉండడంపైనా మంత్రి అసహనం వ్యక్తంచేశారు. పక్వానికి రాని అరటి పండ్లను చూసి అక్కడే ఉన్న బీసీ వెల్ఫేర్ అధికారులపై మంత్రి మండిపడ్డారు. పక్వానికి రాని అరటి పండ్లను అభ్యర్థులకు ఇవ్వడాన్ని తప్పుబట్టారు. ఇటువంటి అరటిపండ్లు మీరు తింటూరా... మీ పిల్లలతోనైనా తినిపిస్తారా..? అని నిలదీశారు. అన్ని గదులనూ శుభ్రం చేయకపోవడంపైనా మంత్రి ఆగ్రహం వ్యక్తంచేస్తూ... మీరంతా ఇక్కడ ఉండి ఏం చేస్తున్నారని..? నిలదీశారు. ఎప్పటికప్పుడు గదులు, బాత్ రూమ్ లు శుభ్రం చేయించాలని ఆదేశించారు. ప్రభుత్వం రూపొదించిన చార్ట్ ప్రకారం మెనూ అమలు చేయాలని, రుచికరమైన, ఎప్పటికప్పుడు తయారు చేసిన ఆహారం అందించాలని స్పష్టంచేశారు. ఎంతో ఉన్నత ఆశయంతో సీఎం చంద్రబాబునాయుడు బీసీ అభ్యర్థులకు సివిల్ సర్వీసెస్ శిక్షణ అందజేస్తున్నారని, ఇటువంటి కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయడం సరికాదని అన్నారు.**అత్యుత్తమ ఫలితాలు సాధించాలి..**అనంతరం సివిల్ సర్వీసెస్ కోచింగ్ అభ్యర్థులతో కలిసి మంత్రి సవిత మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అభ్యర్థులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. బీసీ యువత ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నది సీఎం చంద్రబాబునాయుడు ఆశయమన్నారు. దీనిలో భాగంగా సివిల్ సర్వీసెస్, డీఎస్సీ వంటి పోటీ పరీక్షలకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా కార్పొరేట్ కు ధీటుగా ఉచిత శిక్షణ అందజేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు లక్ష్య సాధనలో భాగంగా రాబోయే సివిల్ సర్వీసెస్ రాత పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని మంత్రి సవిత ఆకాంక్షించారు. ప్రస్తుత బ్యాచ్ ఉత్తమ ఫలితాల సాధిస్తే, భవిష్యత్తులో మరింత ఎక్కువ మంది బీసీ యువకులకు శిక్షణ అందివ్వడానికి ఉత్సాహమిచ్చినట్లు అవుతుందున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సార్ఐటీలో బి.టెక్ ఫేరవెల్ డే



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 25:-** మండలంలోని లింగాపురం లో ఉన్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం బి.టెక్ ఫైనలియర్ విద్యార్థులకు థర్డ్ ఇయర్ విద్యార్థులు వీడ్కోలు సమావేశం ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇప్పటి వరకు మీ జీవితం మీ తల్లితండ్రుల మీద ఆధారపడి కొనసాగిందని, ఇక మీదట ఆలా కాకుండా మీ మీద ఇతరులు ఆధారపడి విధంగా మంచి ఉద్యోగాలు లేదా ఏదైనా ఇతర రంగములో నిలదొక్కవాలని అన్నారు.చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి మాట్లాడుతూ సీనియర్లకు జూనియర్లు ఫెరవెల్ డే నిర్వహించడం చాల సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరు మంచి స్థాయిలో స్థిరపడి కళాశాలకు, తల్లితండ్రులకు గౌరవము తెచ్చిపెట్టాలని అన్నారు. కరస్పాండెంట్ వీరకల్యాణ్ రెడ్డి మాట్లాడుతూ జీవితం లో ప్రతి ఫేర్‌వెల్ ఒక కొత్త ప్రారంభానికి ద్వారం అని మీ భవిష్యత్తును మంచిగా మలుచుకోవాలని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్, హెచ్.ఓ.డి లు మాట్లాడుతూ ఈ నాలుగు సంవత్సరాలలో మీకు వచ్చిన అవకాశాలు, మీరు ఎదుర్కొన్న సవాళ్లు నేటి సమాజములో వివిధ రంగాలలో ఒక్కొక్కరి ఆలోచన విధానము ఒక్కో మాదిరిగా ఉంటుందని, సమన్వ యపరుచుకొని మంచి స్థాయికి ఎదగాలని అన్నారు. ఫైనలియర్ విద్యార్థి సుమంత్ మాట్లాడుతూ ఎస్సార్ఐటీ కళాశాలలో నేను డిప్లొమా మరియు బి.టెక్ పూర్తి చేసుకున్నానని ప్రతి ఒక్కరు స్వయంగా ఆలోచనతో అభివృద్ధి చెందాలని, ఎస్సార్ఐటీ కళాశాలకు మంచి పేరు తెస్తానని అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్లు జూనియర్లు నృత్యాలు మరియు పాటలతో సందడి చేశారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం ఘనంగా ర్యాలీ



**రాయచోటి ఏప్రిల్ 25:** రాయచోటి ఏరియా హాస్పిటల్ నుండి బంగ్లా సర్కిల్ వర్కు మలేరియా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు ఈ ఈ సందర్భంగా జిల్లామలేరియా అధికారి ఆర్ రామచంద్ర రెడ్డి పర్యవేక్షణలో రాయచోటి సభ్యునిటీ అధికారి ఎన్ జయ రామయ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగినది శనివారం జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆదేశాల మేరకు మలేరియా గురించి మలేరియా గురించి అవగాహన మలేరియా ఎలా వ్యాప్తి చెందుతుంది దాని పరి నామాలు గూర్చి వివరంగా మలేరియా ఎలా వ్యాపిస్తుంది దాని గుణాలు ఏమిటి మలేరియా అంటే ఏమిటి మలేరియా ఎలా వ్యాప్తి చెందుతుందో సర్ రోనాల్డ్ రాస్ గారుదోమల ద్వారా వ్యాప్తి చెందుతుందని 1897 నాసికింద్రాబాద్ నందు కనుగొనడం జరిగినదిదానిని ఎలా నివారించాలి వాటి గురించి ఏఎన్ఎం లకు ఆశా వర్కర్లకు వివరంగా వివరించడం జరిగినదిఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి ఆర్ రామచంద్ర రెడ్డి ఏరియా హాస్పిటల్ డాక్టర్లు. కిరణ్ కుమార్ మరియు డాక్టర్ శివ డాక్టర్ రామ్ రాజ్ రాయచోటి సభ్యునిటీ ఆఫీసర్. జయరామయ్య. హెల్త్ ఎడ్యుకేటర్ బలరాం రాజు మరియు ల్యాబ్ టెక్నీషియన్ సూపర్వైజర్లు వెంకటేశ్వర్ రెడ్డి నూర్జహాన ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## గాదెల వీఆర్ఏ పై దాడి

- దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు



**ఓబులవారిపల్లి ఏప్రిల్ 25 :-** ఓబులవారిపల్లి మండలం గాదెల గ్రామ వీఆర్ఏ కొత్త పెంచలయ్య పై అదే గ్రామానికి చెందిన వరుసకు తమ్ముడైన కొత్త సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి వ్యక్తిగత కక్షల వల్ల బండి దిగుతున్న విధుల్లో ఉన్న వీఆర్ఏ పై ఒక్కసారిగా దుర్భాషలాడుతూ కట్టితో తల పైన కొట్టడంతో తీవ్ర గాయాలు పాలై ఆసుపత్రికి చేరాడు వెంటనే ఎస్సై సమాచారం అందరంతో పోలీస్ స్టేషన్ పిలిపించి పంచినామా రాయించి ఆసుపత్రిలో ప్రధమ చికిత్స చేయించి దాడి చేసిన కొత్త సుబ్రమణ్యం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు ఆయన కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి గతంలో గ్రామంలో భూ సమస్య ఉండడంతో తరచూ గ్రామంలో తిట్టేవారని గతంలో కూడా వ్యక్తిపై దాడి చేయడంతో కేసు నమోదు చేశామని శుక్రవారం విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ విఆర్ఏ పెంచలపై నిర్దాక్షంగా దాడి చేయడంతో రక్త గాయాలైన ఓబులవారిపల్లెలో ప్రధమ చికిత్స చేయించి రైల్వే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్స్ లో తరలించామని ఆయన తెలిపారు వీఆర్ఏలు పరామర్శించారు తాసిల్దార్ శ్రీధర్ రావు గాదిలి విఆర్ ఓ శంకరయ్య కొర్లకుంట విఆర్ఓ వీఆర్ఏ ప్రసాద్ సాయి రాంప్రసాద్ తదితరులు పరామర్శించారు

## అనపర్తి వైసిపి నేతలకు జిల్లా స్థాయి పదవులు



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి నియోజకవర్గం నుండి పలువురికి జిల్లా కమిటీలో స్థానం లభించిందని వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి మరికొన్ని జిల్లా విభాగ,అనుబంధ విభాగాలకు సంబంధించి పార్టీ పదవులు ప్రకటించడం జరిగిందని అనపర్తి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.అనపర్తి నియోజకవర్గం నుండి జిల్లాఅధికార ప్రతినిధిగా సబ్బెళ్ళ కృష్ణారెడ్డి(అనపర్తి మండలం రామవరం),జిల్లా ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు (రంగంపేట మండలం దొడ్డిగుంట),జిల్లాయాక్టివిటీ సెక్రటరీ కొల్లాటి ఇజ్రాయిల్ (రంగంపేట మండలం వడిశలేరు),జిల్లా యాక్టివిటీ సెక్రటరీగా తాడి సూరారెడ్డి (అనపర్తి మండలం కొప్పవరం) నియమితులయ్యారని మాజీ ఎమ్మెల్యే సత్తి చెప్పారు.జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వాసంశెట్టి మాధ వ (పెదపూడి మండలం కరకుదురు),పడాల వీర వెంకట సత్యనారాయణ రెడ్డి (పి.వి)(బిక్కవోలు మం డలం కొంకుదురు) నియమించడం జరిగిందని చెప్పి వారందరికీ మాజీ ఎమ్మెల్యే సత్తి శుభాకాంక్షలు తెలిపారు. నియామకానికి సహకరించిన పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి,జిల్లా పార్టీఅధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజాకి నియోజకవర్గ వైసిపి కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు

## ఉగ్ర దాడికి నిరసనగా జనసేన పార్టీ మానవ హారం

● పులివెందుల నియోజకవర్గ జనసేన నేత డా.దాసరి రవిశంకర్



**వేంపల్లె ఏప్రిల్ 25:–** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో పాటు జనసేన సైనికులంతా జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాదుల దాడుల ను ఖండిస్తున్నామని జనసేన పార్టీ పులివెం దుల నియోజకవర్గ సీనియర్ నేత ఛలో పీతాపురం సమన్వయ కర్త డా దాసరి రవిశంకర్ అన్నారు.శుక్రవారం వేంపల్లి పట్టణంలో ఉగ్రవాద దాడులకు నిరసనగా మానవ హారం చేపట్టారు.ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ..భారత దేశం ప్రపంచ దేశాలకు శాంతికా ముక దేశంగా ఉండాలని భావిస్తూ దేశ ప్రధాని నరేంద్రమోదీ దేశాన్ని ముందుకు తీసుకెళుతున్న తరు ణంలో ఈ ఘటన చోటుచేసు కోవడం ఎంతో బాధాకరమన్నారు. మతాల మధ్య చిచ్చుపెట్టి, మత విద్వేషాలను రగిల్చిందుకు ప్రయత్నిస్తున్న పాకిస్తాన్ చర్యలను తిప్పికొట్టాలని జనసేన అధ్యక్షులు వపన్ కల్యాణ్ పిలుపుని చ్చార న్నారు. ఈ అవమానీయ ఘటనను నిరసిస్తూ మూడు రోజులు సంతాప దినాలుగా ప్రకటించి తొలిరోజు జెండా అవతనం చేయడం, రెండవరోజు నిరసన వ్యక్తం చేయడం, మూడవరోజు ర్యాలీ,మానవహారం నిర్మించి మృతుల కుటుంబాలకు తమ ప్రగాడ సంతాపాన్ని వ్యక్తం చేస్తు న్నామ న్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టిం చేందుకు యావత్ ప్రజానీకం బయటికి వచ్చి తమ సంఘీ భావాన్ని తెలియజేయాలని కోరుతున్నామన్నారు.దాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదులను కాల్చి చంపినందుకు దాసరి రవిశం కర్ హర్షం వ్యక్తంచేశారు. జనసేన పార్టీ సభ్యులు వెంకట రమణ, నారాయణ,శ్రీరామ, భారత రెడ్డి, క్రిష్ణ, లక్ష్మయ్య, ఆది మరియు తదితరులు పాల్గొన్నారు

## రైతుల క్రాప్ లోన్లకు వడ్డీ కట్టించుకుని కొత్త లోన్లు రెన్యువల్ చేయాలి



**యాడికి ఏప్రిల్ 25 :–** యాడికి మండలం సి.పి.ఐ.జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్ అనంతపురం జిల్లా యాడికి మండలంలోని రైతులు అతివృష్టి అనావృష్టి కారణాల వల్ల రైతుల పంటలు సాగుచేసి తీవ్రంగా నష్టపోయారని ఖరీఫ్ పంట రుణాలు రెన్యువల్ చేయడానికి మండలంలోని రైతులందరికీ నాలుగు శాతం వడ్డీ కి లోన్ కట్టించుకోవాలని రైతులకు క్రాఫ్ లోన్లు రెన్యువల్ చేయాలని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఎకరానికి 50,000 చేసి రైతులకు వడ్డీ కట్టించుకుని భూమి ఉన్న ఎడల క్రాఫ్ లోన్ పెంచి రైతులకు న్యాయం చేయాలని యాడికి కెనరా బ్యాంకు మేనేజర్ కు సి.పి.ఐ.జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్, సి.పి.ఐ. మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఓబిరెడ్డి, సి.పి.ఐ.నాయకులతో కలిసి డిమాండ్ చేశారు. రైతులకు అగ్రికల్చర్ గోల్డ్ లోన్లు పూర్తి మొత్తం కట్టించుకోకుండా రెన్యువల్ చేయాలని బ్యాంకు రైతులకు రక్షణ కల్పించే విధంగా తోడ్పడాలని బ్యాంకు ఉన్నతాధికారులను సి.పి.ఐ.నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ. మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు, పట్టణ కార్యదర్శి చిన్న కుల్లాయి రెడ్డి, పట్టణ సహాయ కార్యదర్శి వెంకటస్వామి, చేనేత మండల సహాయ కార్యదర్శి చారు ఆంజనేయులు, సి.పి.ఐ.సీనియర్ నాయకులు పుట్లూరు నరసింహులు, వెంకటరమణ సురేష్ తదితరులు పాల్గొన్నారు

## 60 లక్షలు వ్యయంతో రెడ్డి పల్లిలో సిసి రోడ్లుకు భూమి పూజ

● చేసిన ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డిలు



**ఓబులవారిపల్లి ఏప్రిల్ 25 :–** రైల్వే కోడూరు నియోజకవర్గంలో అంచెలంచులుగా అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు శుక్రవారం పుల్లంపేట మండలం రెడ్డిపల్లి గ్రామంలో 60 లక్షల రూపాయల విధులతో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి అభివృద్ధి పనులు ప్రారంభించారు అనంతరం కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు రైల్వే కోడూరు నియోజకవర్గంలో దాదాపు 50 కోట్లు రూపాయలు నిధులతో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజా రంజిక పాలన అందిస్తుందన్నారు గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పించడంతోపాటు ఎక్కడ ఎటువంటి సమస్యలు లేకుండా ప్రజలు ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు ప్రజాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ రైతు సంక్షేమానికి పెద్దపేట వేస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో పుల్లంపేట కోటి మీ నాయకులు టిడిపి యువ నాయకులు సాయి వికాస్ రెడ్డి రమణ తదితరులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

## అనంత ఎంపీని కలిసిన టిడిపి సీనియర్ నాయకుడు చంద్రమోహన్, వాల్మీకి సేవాదళ్ బుల్లెట్ లింగమయ్య

**అనంతపురం ఏప్రిల్ 25:–** అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ని బుగ్గ రామలింగేశ్వర ఆలయం సమస్య గురించి మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం సీనియర్ నాయకుడు చంద్రమోహన్ నాయుడు. వాల్మీకి సేవాదళ్ పార్లమెంట్ అధ్యక్షుడు. బుల్లెట్ లింగమయ్య ఆలయ సమస్య గురించి అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ని వివరించడం జరిగింది వాల్మీకి సంఘాల నాయకులు కార్యకర్తలు వాల్మీకి సేవాదళ్ బుల్లెట్ లింగమయ్యనరేష్ వాసాపురం వాల్మీకి సేవాదళ్. కార్యదర్శి బోడాయిపల్లి ఆది సహాయ వాల్మీకి రమణ. వాల్మీకి శివ. వాల్మీకి మహేష్. కార్యదర్శి. వాల్మీకి రవి అగ్రహారం. వాల్మీకి . లోకేష్.. వాల్మీకి సురేంద్ర. వాల్మీకి సునీల్. వాల్మీకి ప్రసాద్. వాల్మీకి సురేష్. వాల్మీకి కలవడం జరిగింది



## విద్యార్థులకు క్రమశిక్షణ అనేది ముఖ్యం

● సంఘమేశ్వర విద్యా సంస్థల కరస్పాండెంట్ సుబ్బనాయుడు



**వేంపల్లె ఏప్రిల్ 25:–** విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణించాలంటే క్రమ శిక్షణ అనేది చాల ముఖ్యమని సంఘమేశ్వర విద్యా సంస్థల కరస్పాండెంట్ సుబ్బనాయుడు పేర్కొన్నారు. వేంపల్లెలో శుక్రవారం సాయంత్రం రాఘవేంద్ర పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సంఘమేశ్వర విద్యా సంస్థల కరస్పాండెంట్ సుబ్బనాయుడు హాజరైనారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులకు లక్ష్యం అనేది ఉండాలని చెప్పారు ప్రణాళిక బద్దంగా విద్యార్థులు చదవాలని కోరారు. చెడు ఆలవాట్లుకు దూరంగా ఉండాలని చెప్పారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను ఎప్పటికప్పుడు విద్యార్థులు నేర్చుకోవాలని కోరారు. అనంతరం ఎంఇఓలు జాఫర్ సాదిక్, స్టాలిన్ లు మాట్లాడుతూ ప్రతి రోజూ విద్యార్థి పాఠశాలకు క్రమ శిక్షణతో రావాలని కోరారు. రాఘవేంద్ర పాఠశాలను వేంపల్లె గ్రామంలో మొట్ట మొదటి ప్రారంభించడం జరిగిందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి నప్పుడే ఫలితం దక్కుంతుందని చెప్పారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్న వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ప్రయివేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పెద్దలకు, ఉపాధ్యాయులకు గౌరవం అనేది ఇచ్చినప్పుడే విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉంటారని చెప్పారు. అనంతరం ఒంటిగారి రామసుబ్బన్న విద్యా సంస్థల కరస్పాండెంట్ సుబ్బనాయుడుని, ఎంఇఓలు జాఫర్ సాదిక్, స్టాలిన్ లను రాఘవేంద్ర పాఠశాల కరస్పాండెంట్ బోగరాజు ఘనంగా శాలువలతో సత్కరించారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. సంస్కృతికలో ప్రతిభ చూపిన విద్యా ర్థులను బహుమ తులు అందజేశారు.పాఠశాల హెచ్ఎం సబితా పర్వీనా, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప ఏప్రిల్ 25 :–** వేసవిలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి కొరత రాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత నీటిపారుదల ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. వేసవిలో తాగునీటి అవసరాలను తీర్చే ఏర్పాట్ల సన్నద్ధతపై.. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవిని దృష్టిలో ఉంచుకుని రానున్న రెండు నెలలు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో తాగునీటి కొరత రాకుండా ప్రత్యేక, ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా కడప నగరానికి తాగునీటి అవసరాలను దృష్టిలో కొరత లేకుండా.. మైలవరం ప్రాజెక్టు ద్వారా ఆదినిమ్మాయపల్లె ఆనకట్ట వద్ద నీటిని నిలచేసి పొదుపుగా వాడుకునే చర్యలు చేపట్టాలన్నారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాలకు ఎలాంటి కొరత లేకుండా తాగునీటి సదుపాయం, అలాగే గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నీటి కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. మే నెల నాటికి పులివెందుల పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని ప్రాంతాల్లో సమృద్ధిగా తాగునీరు అందేలా.. పెండింగ్ లో ఉన్న తాగునీటి సరఫరా పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవం చేసేలా దృష్టి సారించాలన్నారు. అందుకు సంబంధించి చేపట్టాల్సిన పనులకు ఇంకా ఏవైనా అవసరం అయితే ప్రతిపాదనలను అందజేసి.. త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా అధిక నీటి ఎద్దడి పరిస్థితులు లేకపోయినప్పటికీ.. ఈ వేసవిలో అన్ని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు సరిపడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళికలను రూపొందించాలని.. ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ, ప్రాంతాల్లో తాగునీటి అవసరాలతో పాటు రూరల్ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి పులివెందుల మున్సిపాలిటీకి తాగునీరందించే పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులు, ఏపీఎస్పీడిసిఎల్, ఆర్ డబ్ల్యుఎస్, పబ్లిక్ హెల్త్, ఆర్ అండ్ బి, మున్సిపల్ కమిషనర్లు, పబ్లిక్ హెల్త్ అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎంపీపీ చీరల నాగమ్మ ఎంపిడిఓ మల్రెడ్డి



**ఓబులవారిపల్లి ఏప్రిల్ 25 :–** ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రజా సంక్షేమ ప్రభుత్వ ఉద్యోగులు ఎంపీపీ చీర నాగమ్మ సూచించారు శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆమె హాజరై అధికారులు ఉద్దేశించి మాట్లాడారు ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుంది అన్నారు ఎక్కడ చూసినా సిసి రోడ్లు మట్టి రోడ్లు లింకు రోడ్లు పూర్తి చేసి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రజా అభివృద్ధికి కృషి చేస్తుందని ఆ విశ్వసించారు అనంతరం ఎంపీడీవో మల్రెడ్డి మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు ప్రస్తుత వేసవి కాలంలో ఎక్కడ నీటి సమస్య లేకుండా చూడాలన్నారు అదేవిధంగా ప్రజలు వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు ముఖ్యంగా ఉపాధి హామీ కూలీలు జాగ్రత్తలు పాటించాలని నేటి సమస్య లేకుండా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు పందికాల లక్ష్మీ నరసయ్యఉప ఎంపీపీ గౌరీ శంకర్ రాజు డిప్యూటీ ఎంపీడీవో రామ్మోహన్ రెడ్డి పి ఆర్ డి ఈ బాల నరసింహులు ట్రాన్స్కో ఏఈ కిరణ్ ఏవో మల్లిక ఐసీడీసీ సూపర్వైజర్ అనసూయమ్మ అన్ని శాఖల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు ఆర్ఐ రామ్మోహన్మూటమి నాయకులు అన్ని శాఖల అధికారులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## ఉగ్ర దాడిలో మృతులకు సిపిఎం నాయకులు నివాళి




**పత్తికొండ ఏప్రిల్ 25:–** జమ్మూ కాశ్మీర్ పహల్గం లో జరిగిన ఉగ్రవాద దుశ్చర్య ఖండిస్తూ, ఉగ్రవాదులు దాడిలో మృతి చెందిన వారికి సిపిఎం పార్టీ నాయకులు నివాళులర్పించి సంతాపం తెలిపారు. శుక్రవారం స్థానిక ఈశ్వర్ రెడ్డి భవన్ నుండి ర్యాలీ నిర్వహించి నాలుగు స్తంభాల మండపం వద్ద కొవ్వొత్తులతో చనిపోయిన వారికి నివాళులర్పించారు.సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు దస్తగిరి, ఆటో వర్కర్స్ నాయకులు మహబూబ్ బాషా, హమాలీ నాయకులు రామాంజనేయులు, ఐకెపి నాయకులు బ్రహ్మయ్య, సూరి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరసన్న ,బుజులు తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ ఘటనకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ సంతాపం



**రాయచోటి ఏప్రిల్ 25:–** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లిలో కాశ్మీర్ పహల్గామ ప్రాంతంలో అత్యంత దారుణంగా జరిగిన ఉగ్రవాద దాడిలో మరణించిన వారికోసం కొవ్వొత్తులు వెలిగించి సంతాపం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా మతాలకతీతంగా ప్రజలందరూ పాల్గొని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని రెండు నిముషాలు మౌనం పాటించారు ఉగ్రవాదం నశించాలి, దేశ ఐక్యతకు ప్రతిఒక్కరు పాటుపడాలి అంటూ నినాదాలు చేశారు.

## మంచాల అమ్మవారి వారోత్సవం

- మే నెల 17 ,18. వ తేదీలు శని ఆదివారాలలో జాతర



**రాయచోటి ఏప్రిల్ 25:** అన్నమయ్య జిల్లా రాయచోటి, నియోజకవర్గం. నారాయణరెడ్డి గారి పల్లె గ్రామం లో వెలసిన శ్రీ శ్రీ మంచాల అమ్మవారు. అమ్మవారి వారోత్సవాల్లో భాగంగా ప్రత్యేక అలంకరణలో శ్రీ మంచాల అమ్మవారు మే నెల 17 ,18. వ తేదీలు శని ఆదివారాలలో అమ్మవారి జాతర జరగనుంది ఈ జాతరకు నలుమూలల ఉన్న అమ్మవారి భక్తాదులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరుకుంటున్నాం కోరిన వారి కొంగు బంగారం శ్రీ మంచాలమ్మ భక్తాదులందరూ మే నెల 17వ తేదీ 18 తేదీ శని ఆదివారాలలో జరగబోయే అన్నదాన వస్త్ర దాన సాంస్కృతిక కార్యక్రమాలు చాందిని బండ్ల మెరవని లలోప్రతి ఒక్కరు తప్పక పాల్గొనవలసిందిగా జి రమణయ్య ఎడిటర్ మరియు శ్రీ మంచాలమ్మ దేవస్థానం ఆలయ వ్యవస్థాపకులు తెలియజేశారు.ముఖ్య గమనిక 17వ తేదీన ఉదయం మంచాలమ్మ వారికి జరిగే పంచామృతం అభిషే కాల్లో హొమాలలో పాల్గొనేవారు ముందుగానే ఆలయ పూజారి వద్ద పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా కోరుకుంటున్నాం

# పాక్ ఎప్పుడూ పక్కలో బల్లెమే !

భారత్‌లో ఉగ్రదాడులు జరినప్పుడల్లా పాక్ బుకాయింపులతో కాలక్షేపం చేస్తుంది. తనకు సంబంధం లేదని చెబుతుంది. ఉగ్రవాదులకు మాదేశంలో స్థానం లేదని చెప్పడం కూడా అలవాటు చేసుకుంది. ముంబై ఉగ్రదాడుల సమయంలోనూ ఇదే చెప్పింది. అలాగే అజ్మల్ కసబ్ గురించి వివరాలు చెప్పినా కసబ్ మా దేశస్థుడు కాదని బొంకింది. చివరకు కసబ్ పుట్టుపూర్వోత్తరాలు బయటపడ్డాక కూడా అదే పాట పడింది. ఇప్పుడు పహల్గాం ఉగ్రదాడితో తమకు సంబంధం లేదని పేర్కొంది. మరి ఢిల్లీలోని పాక్ రాయబాబరి కార్యాలయంలో కేక్ సంబరాలపై ఆ దేశం స్పందించాల్సి ఉంది. ముష్కరులకు పాక్ పూర్తి మద్దతు ఇస్తోందన్న వాదనకు కేక్ వ్యవహారం పక్కా రుజువుగా నిలిచింది. ఇవన్నీ మరచిపోయి బలూచిస్థాన్ ఘటనలను భారత్‌కు అంటగట్టే ప్రయత్నం చేసి చేతులు కాల్చుకుంది. మనం టెర్రరిస్టుల జాబితా సమర్పించినా, వారు పాక్‌లో తిష్టవేసుకుని వున్నా వారిని మాత్రం అప్పగించడం లేదు. హఫీజ్ సయీద్ లాంటి ఉగ్రవాదులను దాచిపెడుతోంది. వారికి పాలుపోసి పెంచుతోంది. ఇదంతా ఒక ఎత్తయితే దాడి తరవాత పాక్ నాయకులు చేస్తున్న ప్రకటనలు ఆ దేశ కుత్సితాన్ని బయటపెడుతున్నాయి. దాడులను ఏనాడు పాక్ ఖండించడం లేదు. ఆధారాలు చూపితే చర్యలు తీసుకోవడం లేదు. సరికదా తాజాగా కూడా పాక్ నేతల ప్రకటనలు ఉగ్రవాదులకు ఊతమించ్చేలా, పాక్ అండదండలతో వ్యవహారం నడిచినట్లుగా కనిపిస్తోంది. నిజానికి మత ప్రాతిపదికన భారత్‌ను చీల్చుకుని ఏర్పడ్డ పాక్ పాలకులు ఏనాడూ నిజాయితీగా లేరు. భారత్‌ను వర్గశతృవుగా చూపించి పబ్బం గడుపుకోవడం, కాశ్మీర్ బూచి చూపి ప్రజలను వశపర్చుకోవడం తప్ప..ఆ దేశం సర్వ నాశనం అయినా వారికి పట్టింపు లేదు. ఇదంతా నాటి భాతర పాలకులు చేసిన దుర్మార్గపు రాజకీయ క్రీనీడ కారణంగా మనకు సంక్రమించిన రావణకాష్టంగా చెప్పుకోవాలి. దీనికి ఎక్కడో ఓ చోట మందు పెట్టాలి. వ్రణం తీవ్రమయితే కాలు తీసేయాల్సిందే. పాక్ కాల్లూచేతులు విరిచేందుకు వెనకాడరాదు. ఇకపోతే పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడ్డ టెర్రరిస్టుల విషయంలో దాయాది పాక్ దేశ అసలు రంగు ఇప్పుడు బయటపడింది. బయటకు మాత్రం పహల్గాం టెర్రరిస్ట్ దాడితో మాకు సంబంధం లేదని సుద్దాపూస మాటలు మాట్లాడి.. దాడిని ఖండించింది. కానీ పాక్ ఉప ప్రధాని వ్యాఖ్యలతో వారి నిజస్వరూపం బట్టబయలైంది. 28 మంది అమాయక ప్రజలను అత్యంత కిరాతకంగా ఊచకోత కోసిన నరరూప రాక్షసులను పాక్ డిప్యూటీ పీఎం ఇషాక్ దార్ స్వాతంత్ర్య సమరయోధులతో పోల్చాడు. ఆయన వ్యాఖ్యలతో పాక్ వక్రబుద్ధి ప్రపంచదేశాల ముందు మరోసారి తేటతెల్లమైంది. పహల్గాం ఘటనపై ఇషాక్ దార్ ఇస్లామాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ జిల్లాలో దాడులు చేసిన వారు స్వాతంత్ర్య సమరయోధులు అని అభివర్ణించారు. భారత్ సింధూ నది జలాల ఒప్పందాన్ని రద్దు చేయడంపైన కూడా తనకు తోచిన వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్‌లో 240 మిలియన్ల మందికి సింధు నది నీరు అవసరం. మీరు ఆ ఒప్పందాన్ని ఆపలేరు. ఒకవేళ ఇండస్ ట్రీటీ– రద్దు చేస్తే అది యుద్ధ చర్యకు సమానం అని హెచ్చరించారు.ఆ దేశం కూడా అదే విధమైన ప్రతిచర్యను ఎదుర్కొంటుందని అన్నారు. 28 మందిని మానవత్వం లేకుండా మట్టుబెట్టిన ఉగ్రవాదులను పాక్ ప్రధాని ఏకంగా స్వాతంత్ర సమరయోధులతో పోల్చడంపై భారత ప్రజలు భగ్గుమంటున్నారు. ఇదే పాక్ అసలైన బుద్ధి అని విమర్శిస్తు న్నారు. పాక్ సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోంది అనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. పర్యాటకులను మతం ఆధారంగా పరిశీలించి, అడిగి మరీ ఉగ్రమూకలు విచక్షణరహితంగా కాల్పులు జరిపాయి.ముష్కరుల పాశవిక దాడిలో 26మంది అమాయక ప్రజలు మృతి చెందగా.. మరికొందరు పర్యాటకులు బుల్లెట్



గాయాలకు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో పహల్గాంలో దాడికి పాల్పడిన ముష్కరుల కోసం భారత దళాలు జమ్మూ కాశ్మీర్‌ను అణువణువునా శోధిస్తున్నారు. అందరూ నిరాయుధులు.. సామాన్యులు..తమను విడిచిపెట్టాలని బతిమలాడినా ఉగ్రమూకలు పట్టించుకోలేదు. తలకు తూపాకీ గురిపెట్టి అత్యంత కర్కశంగా వారిని కడతేర్చారంటే ఎంతటి మత దురహంకారులో అర్థం చేసుకోవాలి. . కశ్మీర్‌లోని బైసరన్ లోయలో జరిగిన ఈ దాడి వెనక లష్కరే తయ్యబా చీఫ్ హఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్టు తాజాగా వెలుగులోకి వచ్చింది. సయీద్‌తో పాటు అతడి ముఖ్య అనుచరుడు సైఫుల్లా..ఉగ్రమూకలను అమాయకుల మీద ఊసిగొల్పారని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎల్ఈటీకి అనుబంధంగా ఉన్న కరుడుగట్టిక ఉగ్రవాదుల బృందం బైసరన్‌లో నిర్దాక్షిణ్యంగా 26 మంది అమాయకులను మట్టుపెట్టింది. నిఘా వర్గాల సమాచారం ప్రకారం, ఈ బృందంలో ప్రధానంగా విదేశీ ఉగ్రవాదులు ఉంటారు. వీరికి స్థానిక మిలిటెంట్లు తోపాటు కశ్మీర్‌లో మద్దతుదారులు మరికొందరు పని చేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. పాక్ ప్రభుత్వ మద్దతుతో హఫీజ్ సయీద్, అతడి ముఖ్య అనుచరులు ఈ ఉగ్రమూకలకు నేరుగా సహాయపడి ఉండొొచ్చని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎప్పుడైనా టెర్రరిస్టులు పాక్ నుంచే వస్తుంటారు. పాక్ నుంచే శిక్షణ పొందుతారు. పాక్ వారిని ఉసిగొల్పుతుంది. కనుక మనం తీసుకునే చర్యలు ప్రపంచం కూడా హర్షించేలా.. పాక్ నడ్డివిరిచేలా ఉండాలి. పాక్ ఇక జన్మలో కోలుకోకుండా చేయాలి. దెబ్బకొడితే జీవితాతంతం మరచిపోకుండా చేయాలి. అప్పుడే మనకు ఈ ఉగ్రదాడుల బెడద ఉండదు. అయితే ఎంతసేపు ఎవరు దాడిచేస్తారో అన్న అప్రమత్తతో పాటు ఉగ్రవాదుల ఏరివేతలో ఇజ్రాయిల్ సహకారం తీసుకుంటే మంచిది.

---

# కాందహార్ హైజాక్ నుంచి క్రమంగా దాడులు

- పాక్‌లో తిష్టవేసి మాస్టర్ ప్లాన్స్ వేస్తున్న టెర్రర్ గ్రూపులు
- హఫీజ్ సయీద్ ఇందులో మాస్టర్ మైండ్

న్యూఢిల్లీ,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): కాందహార్ విమానం హైజాక్ ఘటనను ఏ భారతీయుడు మరచిపోడు. నేపాల్ వెళ్లిన ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేయించి, జైలు నుంచి విడుదలయిన ఉగ్రవాదులంతా పాక్‌లోనే ఉన్నారు. వారే తదుపరి అనేక టెరరర్ దాడులకు మూలకారుకులు. ముంబై మారణకాండ లాంటి ఘటనలకు కారకుడైన హఫీజ్ సయీద్.. టెర్రరిస్టులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి పోషిస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. గత కొంతకాలంగా ఈ టెర్రరిస్టు బృందం కశ్మీర్ లోయలో క్రియాశీలకంగా ఉన్నట్టు నిఘా వర్గాలు చెబుతున్నాయి. గతేడాది సోనమార్గ్, బూతాపత్రీ, గండేర్బల్ దాడుల్లో ఈ బృందమే పాలు పంచుకుంది. గత అక్టోబర్‌లో బూతాపత్రిలో జరిగిన దాడిలో ఇద్దరు ఆర్మీ జవాన్లు సహా మొత్తం నలుగురు మృతి చెందారు. అదే నెలలో సోనామార్గ్ టెన్నెల్ కార్మికులను టార్గెట్ చేస్తూ జరిగిన దాడిలో ఆరుగురు కార్మికులతో పాటు ఓ డాక్టర్ కూడా కన్నుమూశారు. అయితే, గత డిసెంబర్‌లో ఈ టెర్రరిస్టు బృందానికి చెందిన జునైద్ అహ్మద్ భట్ అనే లష్కర్ ఉగ్రవాదిని భద్రతా దళాలు మట్టుపెట్టాయి. మిగిలిన వారు ఎలాగోలా తప్పించుకుని, సమీప అడవుల్లోకి పారిపోయారు. భారీ దాడి చేశాక ఈ ఉగ్రమూకలు అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లిపోతాయని నిఘా వర్గాలు చెబుతున్నాయి. పాకిస్థానీ హ్యాండర్ల నుంచి తదుపరి ఆదేశాలు అందే వరకూ అక్కడి అడవుల్లోనే తలదాచుకుంటారని తెలిపాయి. తాజా దాడిలో పాల్గొన్న ఊగ్రవాదులు ఎల్ఈటీ చీఫ్ హఫీజ్ సయీద్‌తో పాటు అతడి ముఖ్య అనుచరుడు నియంత్రణలోని వారే అని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. వీరికి పాక్ మిలిటరీతో పాటు– ఐఎస్ఐ నుంచి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అంది ఉండొొచ్చని అనుమానిస్తున్నాయి. బైసరన్ లోయలో మూడు ప్రాంతాలను టార్గెట్ చేసుకున్న ఉగ్రమూకలు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. పోలీసుల కథనాల ప్రకారం, ఓ ప్రాంతంలో ఐదు మందిని, మరో మైదాన ప్రాంతంలో ఇద్దరిని, లోయ సరిహద్దు వద్ద మిగతా వారిని ఉగ్రవాదులు బలి తీసుకున్నారు. ఫెన్సింగ్ దాటి పారిపోగలిగిన వారు ఈ దాడి నుంచి తప్పించుకోగలిగారు. మరోవైపు, దాడికి పాల్పడిన వారి రేఖాచిత్రాలను జమ్మూ కశ్మీర్ పోలీసులు విడుదల చేశారు. వీరిలో ఇద్దరు పాకిస్థానీలు కాగా మరొకరు స్థానిక అనంత్‌నాగ్ జిల్లా వాస్తవ్యుడు. నిందితుల ఆచూకీ చెప్పిన వారికి రూ.20 లక్షల నజరానాను కూడా పోలీసులు ప్రకటించారు. సమీప అడవుల్లో ఉగ్రవాదులు తలదాచుకున్న స్థావరాలను గురువారం భద్రతా దళాలు గుర్తించాయి. వారి జాడ కనిపెట్టేందుకు భద్రతా దళాలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో భారత్–పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు అలుముకుంటున్నాయి. భౌతికమైన దాడులే కాకుండా పాక్ గుండెను దెబ్బతీసేలా చర్యలకు భారత్ పూనుకుంది. సింధునదీ జలాల నిలిపివేత ఇందులో ప్రధానమైనదని చెప్పాలి. ఎందుకంటే జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో పాకిస్తాన్ పాత్ర స్పష్టంగా కనిపిస్తోంది. లష్కరే తోయిబా అనుబంధ ఉగ్రసంస్థ టీఆర్ఎఫ్ ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది టూరిస్టుల మరణించారు. దీంతో ప్రజలు పాకిస్తాన్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే అరేబియా సముద్రంలోకి భారత నేవీ ఐఎన్ఎస్ విక్రాంత్ ప్రవేశించింది. ఇది ప్రస్తుతం పాకిస్తాన్ దిశలో ఉంది. భారత నేవీ సీ స్కిమ్మింగ్ టార్గెట్లను ఖచ్చితంగా ఛేదించే పరీక్షల్ని విజయవంతంగా నిర్వహించింది. ఇదిలా ఉంటే, మరోవైపు భారత వైమానిక దళం తన కీలకమైన సైనిక విన్యాసాలను చేపట్టింది. ఎక్సర్సైజ్ ఆక్రమన్ పేరు భారీ ఎత్తున సైనిక విన్యాసాలు నిర్వహించింది. గురువారం సెంట్రల్ సెక్టార్‌లో పెద్ద ఎత్తన వార్ గేమ్ ఎక్సర్సైజ్ నిర్వహించింది. పర్వతాలు, భూతల లక్ష్యాలను దాడి చేసే సామర్థ్యాలపై దృష్టి పెట్టింది. ఈ ఎక్సర్సైజ్‌లో రాఫెల్ యుద్ధ వివానాలు పాల్గొన్నాయి. ఇందులో లాంగ్ రేంజ్ దాడులు, శత్రు స్థావరాలపైన దాడుల వంటి వాటిని నిర్వహించాయి. వైమానిక దళాని చెందిన కీలక ఆస్తులు పలు వైమానిక స్థావరాల నుంచి తూర్పు వైపుగా తరలించినట్లు– తెలుస్తోంది. పంజాబ్ అంబాలాలో, పశ్చిమ బెంగాల్ హషిమారాలో వైమానిక దళం రెండు రాఫెల్ స్క్వాడ్రన్లను మోహరించింది.





# ఉపప్రధాని ఇషాక్‌దార్ వ్యాఖ్యలు అమానుషం

- టెర్రరిజాన్ని పోషించేదిగా ఉన్నాయి
- క్రికెటర్ డానిష్ కనేరియా పోస్ట్

**లాహోర్,ఏప్రిల్25:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఘటనపై పాకిస్థాన్ ఉప ప్రధాని ఇషాక్ దార్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు విమర్శలకు దారితీశాయి. ఉగ్రవాదులను 'స్వాతంత్ర్య సమరయోధులు' అంటూ పిచ్చి ప్రేలాపనలు చేశారు. దీనిపై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించాడు. ఇప్పటికే పాక్ ప్రధాని మౌనంగా ఉండటంపై ప్రశ్నల వర్షం కురిపించిన సంగతి తెలిసిందే.పాకిస్థాన్ ఉప ప్రధాని ఉగ్రవాదులను ఫ్రీడమ్ ఫైటర్స్ అంటూ సంబోధించారు. ఇది అవమానకరమే కాకుండా.. ఉగ్రవాదానికి మేం మద్దతిస్తున్నాం, ప్రోత్సహిస్తున్నామంటూ బహిరంగంగా అంగీకరించినట్లు– అయిందని డానిష్ పోస్టు పెట్టాడు. ఇప్పటికే పాకిస్థాన్ ఉగ్రవాదులను కాపాడటంతోపాటు ఆశ్రయం కల్పించడంపై డానిష్ సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తూనే ఉన్నాడు. తాను పాక్ లేదా ఇక్కడి ప్రజలకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం లేదని స్పష్టంచేశాడు. నేను ఇక్కడ పాకిస్థాన్ లేదా దేశ ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. ఉగ్రవాదం చేతిలో పాక్ తీవ్రంగా బాధపడుతోంది. శాంతికోసం నిలబడే నాయకత్వం అవసరం ఉంది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించేవారు కాదు. నేను గర్వంగా పాక్ క్రికెట్ జెర్సీని ధరించా. మైదానంలో నా చెమటను చిందించా. చివరికి నన్ను ట్రీట్ చేసిన విధానం కూడా పహల్గాం బాధితులకు భిన్నంగా లేదు. హిందువుగా ఉన్నందుకే లక్ష్యంగా మారా. ఉగ్రవాదాన్ని సమర్థించేవారు సిగ్గుపడాలి. హంతకులను రక్షించేవారు సిగ్గుపడాలి. నేనెప్పుడైనా మానవత్వం, వాస్తవం వైపే నిలబడతా. పాకిస్థాన్ ప్రజలు కూడా ఇలానే ఉంటారని భావిస్తున్నా. వారిని తప్పుదోవ పట్టించొద్దని సుదీర్ఘమైన పోస్టు పెట్టాడు. జమ్మూకశ్మీర్‌లో చోటుచేసుకున్న ఉగ్రదాడి ఘటనపై పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్ స్పందించకపోవడంపై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా విమర్శలు గుప్పించాడు. ప్రధాని షరీఫ్‌కు వాస్తవం తెలుసంటూ వ్యాఖ్యానించాడు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్నట్లు పేర్కొన్నాడు.

# అరుదైన ఘనత ముంగిట ధోనీ..



భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ అరుదైన ఘనత ముందు నిలిచాడు. ఐపీఎల్లో భాగంగా శుక్రవారం చెన్నై సూపర్ కింగ్స్, సన్ రైజర్స్ జట్ల మధ్య లీగ్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ లో సీఎస్కే కెప్టెన్ గా వ్యవహరించబోతున్న ధోనీ.. టీ20 కెరీర్ లో అరుదైన మైలురాయిని చేరుకోనున్నాడు. భారత్ తరపున 400 టీ20 మ్యాచ్ లు ఆడిన నాలుగో క్రికెటర్ గా ధోనీ నిలవనున్నాడు. అందరికంటే అధికంగా, రోహిత్ శర్మ (456), దినేశ్ కార్తీక్ (407), విరాట్ కోహ్లీ (407) మాత్రమే ఇప్పటికి ఈ ఘనత సాధించారు. ఓవరాల్ గా 24వ ప్లేయర్ గా ఈ మైలురాయిని ధోనీ చేరుకోబోతున్నాడు. తన కెరీర్ లో టీమిండియా, సీఎస్కే, రైజింగ్ పుణే సూపర్ జెయింట్స్, దేశవాళీ జార?ండ్ తరపున వివిధ టీ20 మ్యాచ్ లు ఆడాడు. ఇప్పటివరకు 399 మ్యాచ్ లు ఆడిన ధోనీ 38కిపైగా సగటుతో 7,566 పరుగులు చేశాడు. ఇందులో 28 అర్ధ సెంచరీలు ఉండగా, అత్యధిక స్కోరు 84 నాటౌట్ కావడం విశేషం. అలాగే వికెట్ కీపర్ గా 318 డిస్మిసల్స్ లో పాలు పంచుకోవడం విశేషం. టీమిండియా తరపున ధోనీ దిగ్గజ కెప్టెన్ గా గుర్తింపు పొందాడు. జట్టుకు మూడు ఐసీసీ టైటిల్స్ అందించాడు. 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్, 2013 చాంపియన్స్ ట్రోఫీ లను అందించి, ఈ ఘనత సాధించిన తొలి భారత కెప్టెన్ గా నిలిచాడు. ఇక టీ20 ఫార్మాట్లో 5 ఐపీఎల్ టైటిల్స్, రెండు చాంపియన్స్ లీగ్ టైటిళ్లను సాధించాడు. 2008 నుంచి 2023 వరకు సుదీర్ఘంగా సీఎస్కే ను నడిపించిన ధోనీ.. మళ్లీ ఈ సీజన్ లో తప్పనిసరి పరిస్థితుల్లో కెప్టెన్ గా బాధ్యతలు స్వీకరించాడు. దీంతో 43 ఏళ్ల వయసులో కెప్టెన్ గా వ్యవహరించిన ప్లేయర్ గా ఐపీఎల్ రికార్డు నమోదు చేశాడు. ఇక ప్రపంచవ్యాప్తంగా అత్యధిక టీ20లు ఆడిన ప్లేయర్ గా వెస్టిండీస్ గ్రేట్ కీరన్ పొలార్డ్ (695) పేరిట ప్రపంచ రికార్డు ఉంది. అతను ప్రస్తుతం ముంబై ఇండియన్స్ జట్టు మెంటార్ గా సేవలందిస్తున్నాడు. ఆ తర్వాత స్థానంలో విండీస్ కే చెందిన డ్వేన్ బ్రావో (582), పాకిస్థాన్ ప్లేయర్ షోయబ్ మాలిక్ 9557) పేరు ఉంది. ఇక శుక్రవారం మ్యాచ్ అటు ఎస్ఆర్ హెచ్, ఇటు సీఎస్కేలకు కీలకమైనది కావడం విశేషం. ఈ మ్యాచ్ లో ఓడిన జట్టు దాదాపుగా ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్రమించినట్లే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక చేపాక్ లో ఈ మ్యాచ్ జరుగుతుండటం, ఇక్కడ సన్ రైజర్స్ ఎప్పుడూ గెలిచిన రికార్డు లేకపోవడంతో ఈ మ్యాచ్ లో విజయంపై సీఎస్కే ధీమాగా ఉంది.

# ఆర్సీబీకి సొంతగడ్డపై ఫస్ట్ విక్టరీ



రాజస్థాన్ కు మరోసారి నిరాశ ఎదురైంది. వరుసగా మూడో మ్యాచ్ లోనూ చేతిలోకి వచ్చిన మ్యాచ్ ను, ఒత్తిడికి తట్టుకోలేక ప్రత్యర్థికి అప్పగించింది. దీంతో టోర్నీలో ఏడో పరాజయంతో దాదాపు గా ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించినట్లే. గురువారం రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్ లో 11 పరుగులతో ఓడిపోయింది. దీంతో సొంతగడ్డ చిన్నస్వామి స్టేడియంలో ఈ సీజన్ లో ఆర్సీబీ తొలి విజయాన్ని నమోదు చేసింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 205 పరుగులు చేసింది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (42 బంతుల్లో 70, 8 ఫోర్లు, 2 సిక్సర్లు) స్టన్నింగ్ ఫిఫ్టీతో సత్తా చాటాడు. సందీప్ శర్మకు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనలో రాయల్స్ ఓవర్లన్నీ ఆడి 9 వికెట్లకు 194 పరుగులు చేసింది. విధ్వంసక ఓపెనర్ యశస్వి జైస్వాల్ సూపర్బ్ హిట్టింగ్ (19 బంతుల్లో 49, 7 ఫోర్లు, 3 సిక్సర్లు) తో దడదడలాడించాడు. జోష్ హేజిల్ వుడ్ కు నాలుగు వికెట్లు దక్కాయి. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్సీబీకి మాజీ కెప్టెన్ కోహ్లీ చక్కని ఆరంభాన్ని అందించాడు. ముఖ్యంగా మరో ఓపెనర్ ఫిల్ సాల్ట్ (26) తో కలిసి శుభారంభాన్ని అందించాడు. ఓ వైపు సాల్ట్ ఆచితూచి ఆడగా, కోహ్లీ మాత్రం సూపర్ టచ్ లో కనిపించి, బౌండరీలు బాదాడు. దీంతో తొలి వికెట్ కు 40 బంతుల్లోనే 61 పరుగుల తుఫాన్ స్టార్ట్ వచ్చింది. ఆ తర్వాత దేవదత్ పడిక్కల్ (27 బంతుల్లో 50, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) తో కలిసి కోహ్లీ జట్టును ముందుకు నడిపించాడు. వీరిద్దరూ గేర్లు మార్చడంతో స్కోరు బోర్డు వేగంగా పరుగులెత్తింది. పర్యాటక బౌలర్లను సమర్థంగా ఎదుర్కొని దూకుడుగా ఆడి, రెండో వికెట్ కు కీలకమైన 95 పరుగులు జోడించారు. ఈ క్రమంలో 32 బంతుల్లో కోహ్లీ ఫిఫ్టీ చేసుకోగా, 26 బంతుల్లోనే పడిక్కల్ అర్ధ సెంచరీ చేసి పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత వేగంగా ఆడే క్రమంలో కోహ్లీ ఔట్ కాగా, తర్వాతి ఓవర్లో పడిక్కల్ పెవిలియన్ కు చేరాడు. ఈ దశలో ముందుగా బ్యాటింగ్ కు దిగిన టిమ్ డేవిడ్ (23), జితేశ్ శర్మ (20 నాటౌట్) ధనాధన్ ఆటతీరుతో సత్తా చాటడంతో ఆర్సీబీ 200ం పరుగుల మార్కును దాటింది. అనుకున్నదానికంటే ఓ 25 పరుగుల వరకు అదనంగా ఇచ్చిన రాయల్స్.. బ్యాటింగ్ లో మాత్రం దూకుడే మంత్రంగా బరిలోకి దిగింది. వచ్చిన బ్యాటర్లు వచ్చినట్లు బౌండరీలు బాదడమే టార్గెట్ గా పెట్టుకున్నారు. ఆరంభంలో వైభవ్ సూర్యవంశీ (16)తో కలిసి జైస్వాల్ వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. వీరిద్దరూ బౌండరీలు బాదడంతో తొలి వికెట్ కు 52 పరుగుల భాగస్వామ్యం నమోదైంది. ఈ దశలో స్లో బాల్ తో వైభవ్ ను భువనేశ్వర్ కుమార్ బోల్తా కొట్టించాడు. మరో ఎండ్ లో ఏమాత్రం తగ్గని జైస్వాల్ పది బౌండరీలతో దూకుడుగా ఆడాడు. అయితే ఫిఫ్టీకి ఒక్క పరుగు దూరంలో తను ఔటయ్యాడు. ఈ తర్వాత నితీశ్ రాణా (28), కెప్టెన్ రియాన్ పరాగ్ (22) తమకు దక్కిన శుభారంభాలను సద్వినియోగం చేసుకోలేదు. ఓ ఎండ్ లో ధ్రువ్ జురెల్ (47) రెచ్చిపోయినా, షిమ్రాన్ హిట్ మెయర్ (11) మరోసారి విఫలమయ్యాడు. షరామాములుగానే చివరి ఓవర్లో చోక్ చేసిన రాయల్స్.. టోర్నీలో ఏడో పరజాయాన్ని మూటగట్టుకుంది. దీంతో 6వ విజయం సాధించిన ఆర్సీబీ.. పట్టికలో టాప్-3కి చేరుకుంది. మిగతా బౌలర్లలో క్రునాల్ పాండ్యా కి రెండు వికెట్లు దక్కాయి.

# సచిన్ కొడుకు మరో క్రిస్ గేల్ అవుతాడు

### - యువరాజ్ సింగ్ తండ్రి యోగ్‌రాజ్ సింగ్

క్రికెట్ గాడ్ సచిన్ తెందూల్కర్ వారసుడు అర్జున్ తెందూల్కర్? ఇండియన్ జెర్సీలో ఆడితే చూడాలని చాలా మంది ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. అయితే దానికి ఇంకొంత సమయం పట్టేలా ఉంది. ఈ క్రమంలో టీమ్ఇండియా మాజీ క్రికెటర్, యువరాజ్ సింగ్ తండ్రి యోగ్?రాజ్ సింగ్ అర్జున్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్గా మారాయి. అర్జున్ బ్యాటింగ్పై ఎక్కువ ఫోకస్ చేస్తూ, యువరాజ్ దగ్గర శిక్షణ పొందితే మరో క్రిస్ గేల్ అవుతాడని యోగరాజ్ చెప్పాడు. డొమెస్టిక్ క్రికెట్ ఆడేందుకు అర్జున్ గోవాకు వెళ్లే ముందు తన వద్ద శిక్షణ పొందాడని యోగరాజ్ వెల్లడించాడు. అర్జున్ తన దృష్టిని బౌలింగ్ నుంచి బ్యాటింగ్కు మార్చాలని సూచిస్తున్నాడు. 'నేను అర్జున్కు బౌలింగ్పై తక్కువ దృష్టి పెట్టి, బ్యాటింగ్పై ఎక్కువ ఫోకస్ చేయమని చెప్పాను. సచిన్కి చాలా సన్నిహితుడైన యువరాజ్ అర్జున్కి కేవలం మూడు నెలలు శిక్షణ ఇస్తే అతడు మరో క్రిస్ గేల్గా మారగలడని నాకు నమ్మకం ఉంది' అని యోగ్?రాజ్ తెలిపాడు.'కొన్నిసార్లు బౌలర్లు స్ట్రెస్ ఫ్రాక్చర్లు వంటి దీర్ఘకాలిక గాయాలతో ఇబ్బంది పడతారు. ఇది వారి బౌలింగ్ చేసే సామర్థ్యాన్ని పరిమితం చేస్తుంది. అలాంటి సందర్భాల్లో బ్యాటింగ్ స్కిల్స్ మెరుగుపరచుకోవడం వల్ల ఆటగాడికి క్రికెట్లో రెండో అవకాశం లభిస్తుంది. ఇప్పుడు స్టార్ బ్యాటర్?గా కొనసాగుతున్న అభిషేక్ శర్మను పంజాబ్ క్రికెట్ అసోసియేషన్ ఒకప్పుడు బౌలర్గా మాత్రమే చూసింది''కానీ యువరాజ్ అతని రికార్డులను చూసినప్పుడు అభిషేక్ ఆ సమయంలో అప్పటికే 24 సెంచరీలు చేశాడు. యువీ నాతో అభిషేక్ని చూడమని చెప్పాడు. కొంతమంది తమ సొంత కెరీర్పై దృష్టి పెట్టడం కంటే అసూయతో తప్పుడు సమాచారం ఇస్తారు. అభిషేక్ శర్మ విషయంలో అదే జరిగింది' అని యోగరాజ్ తెలిపాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్?లో అర్జున్ ముంబయి ఇండియన్స్ (%వీ×%) స్క్వాడ్లో ఉన్నాడు. కానీ ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అర్జున్ను మొదట 2021లో ముంబయి కొనుగోలు చేసింది. కానీ గాయం కారణంగా ఆ సీజన్కు దూరమయ్యాడు. చివరికి 2023లో ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ఇప్పటి వరకు ఐదు ఐపీఎల్ మ్యాచ్లు ఆడాడు. ఒక ఇన్నింగ్స్లో 9 బంతుల్లో 13 పరుగులు చేశాడు.



# విరాట్ అలా చేయకుండా ఉండాల్సింది

### - మాజీ క్రికెటర్ సురేశ్ రైనా

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అంతర్జాతీయ టీ20లకు రిటైర్మెంట్ పలికినా, ప్రస్తుత ఐపీఎల్?లో సూపర్ ఫామ్?తో రెచ్చిపోతున్నాడు. రీసెంట్?గా చిన్నస్వామి వేదికగా రాజస్థాన్?తో మ్యాచ్?లోనూ అదిరే బ్యాటింగ్?తో అదరదగొట్టాడు. 42 బంతుల్లోనే 70 పరుగులతో రాణించి సత్తా చాటాడు. ఈ క్రమంలో విరాట్?పై మాజీ క్రికెటర్? సురేశ్ రైనా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. విరాట్ తొందరపడి టీ20లకు గుడ్? బై చెప్పాడని అన్నాడు. 2026 టీ20 వరల్డ్?కప్? వరకు అతడు ఉండాల్సిందని అభిప్రాయపడ్డాడు. 'టీ20 క్రికెట్?కు విరాట్ తొందరగా రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం అతడు మంచి రిథమ్?లో ఉన్నాడు. ఈ ఫామ్ చూస్తుంటే 2026 టీ20 వరల్డ్?కప్? వరకు కొనసాగాల్సిందని అనిపిస్తుంది. రీసెంట్?గా ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీలోనూ బాగా ఆడాడు. ఫిట్?నెస్ మెయింటెనెన్స్?? కూడా పీక్స్?లో ఉంది' అని స్పోర్ట్స్? ఛానెల్?తో మాట్లాడిన రైనా విరాట్?పై ప్రశంసలు కురిపించాడు. కాగా, 2024 టీ20 వరల్డ్?కప్? ఫైనల్ తర్వాత విరాట్ పొట్టి ఫార్మాట్? క్రికెట్?కు గుడ్? బై చెప్పాడు.కాగా, రాజస్థాన్?తో మ్యాచ్?లో విరాట్ అరుదైన రికార్డు సాధించాడు. చిన్నస్వామి మైదానంలో 3500 టీ20 పరుగులు పూర్తి చేసుకున్న ప్లేయర్?గా రికార్డు సృష్టించాడు. విరాట్? 105 ఇన్నింగ్స్లల్లో ఈ మైలురాయి అందుకున్నాడు. ప్రపంచ క్రికెట్లో టీ20 ఫార్మాట్లో ఒకే వేదికపై 3500 పరుగులు చేసిన తొలి బ్యాటర్గా విరాట్ ఘనత సాధించాడు. ఇప్పటివరకు బంగ్లాదేశ్ సీనియర్ ప్లేయర్ ముష్ఫికర్ రహీమ్ మిర్పూర్ మైదానంలో 3,373 పరుగులు చేశాడు. అతడు ఈ వేదికపై 136 ఇన్నింగ్స్ ఆడాడు. ప్రస్తుత ఐపీఎల్?లో విరాట్ పరుగుల వరద పారిస్తాన్నాడు. 9 మ్యాచ్?ల్లో 65 సగటుతో 392 పరుగులు చేశాడు. ఇందులో 5 హాఫ్ సెంచరీలు ఉండడం విశేషం. తాజాగా రాజస్థాన్ రాయల్స్?పై సూపర్ ఇన్నింగ్స్?తో ఆరెంజ్ క్యాప్? రేస్?లో రెండో స్థానంలోకి దూసుకొచ్చాడు. ప్రస్తుతం గుజరాత్ బ్యాటర్ సాయి సుదర్శన్ 417 పరుగులతో టాప్?లో కొనసాగుతున్నాడు.

# 18వ సీజన్‌లో ఎన్నో రికార్డులు బ్రేక్

ఐపీఎల్ 2025లో సగం మ్యాచ్లు పూర్తయ్యాయి. దీంతో ప్లే ఆఫ్స్ రేసు తారాస్థాయికి చేరుకుంది. ఈ లీగ్లో కొన్నిసార్లు అత్యల్ప స్కోర్లు నమోదవుతుండగా, మరికొన్ని సార్లు ఫోర్లు, సిక్సర్లతో భారీ స్కోర్లు నమోదవుతున్నాయి. దీంతో రికార్డ్ బ్రేకింగ్ చేధనలు కూడా కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో 18వ సీజన్లో ఎన్నో రికార్డులు బ్రేక్ అవుతున్నాయి. ఒకే ఓవర్లో అత్యధిక పరుగులు కూడా నమోదవుతున్నాయి. ఒక ఓవర్లో 36 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు సాధించవచ్చని అందరికీ తెలిసిందే. కానీ, ఒకే ఓవర్లో 36 పరుగులకు రెట్టింపు కంటే ఎక్కువ వచ్చాయని మీకు తెలుసా? అవును, ఓ ఓవర్లో 77 పరుగులు వచ్చాయి. ఇందులో 8 ఫోర్లు, 6 సిక్సర్లు వచ్చాయి. ఇది ఓ ఫస్ట్ క్లాస్ మ్యాచ్లో నమోదవ్వడం గమనార్హం. ఈ మ్యాచ్లో కేవలం 2 ఓవర్లలోనే 94 పరుగులు నమోదయ్యాయి. ఇది క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టించింది. ఈ మ్యాచ్ గురించి తెలియాలంటే, 1990 సంవత్సరంలోకి వెళ్లాల్సిందే. క్రైస్ట్చర్చ్లోని కాంటర్బరీ వర్సెస్ వెల్లింగ్టన్ మధ్య ఫస్ట్ క్లాస్ మ్యాచ్ జరిగింది. ఈ షెల్ ట్రోఫీ మ్యాచ్లో ఒక అద్భుతం జరిగింది. చివరి రోజున, కాంటర్బరీ గెలవడానికి 2 ఓవర్లలో 95 పరుగులు అవసరం. అంతా ఈ మ్యాచ్ గురించి ఆశ వదులుకున్నారు. కానీ, ఒక్క ఓవర్ మ్యాచ్ ఫలితాన్ని మార్చేసింది. వెల్లింగ్టన్ బౌలర్ బెర్ట్ వాన్స్ ఒక ఓవర్లో 22 బంతులు వేశాడు. ఇందులో 17 నో బాల్స్ ఉన్నాయి.

# వైభవ్ సూర్యవంశీ కి సెహ్వాగ్ కీలక సూచనలు

### - భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని హెచ్చరిక

భారత క్రికెట్లో భవిష్యత్తు తరం ముద్ర వేస్తున్న తరుణంలో, రాజస్థాన్ రాయల్స్ తరఫున ఐపీఎల్లో అరంగేట్రం చేసిన అతి పిన్న వయస్కుడు వైభవ్ సూర్యవంశీపై భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ కొన్ని కీలక సూచనలు చేశారు. లక్నో సూపర్ జెయింట్స్తో జరిగిన మ్యాచ్లో ఐపీఎల్కు పరిచయమైన వైభవ్, తొలి బంతికే శార్దూల్ ఠాకూర్ బౌలింగ్లో సిక్స్ కొట్టి సంచలనం సృష్టించాడు. ఆ తర్వాత అవేష్ ఖాన్ వేసిన మొదటి బంతికే మరో సిక్స్ కొట్టి తన ఆటతీరు మీద ప్రత్యేక శైలిని చూపించాడు. తొలి ఇన్నింగ్స్లో 34 పరుగులు చేసి ఆండ్రీ రస్సెల్, కార్లోస్ బ్రాత్‌వైట్ వంటి లెజెండ్స్ సరసన 'ఫస్ట్ బాల్ సిక్స్' ఘనతను సాధించాడు. అయితే సెహ్వాగ్ మాత్రం ఈ శుభారంభాన్ని చూసి అతను మోజులో పడకుండా, భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని హెచ్చరించాడు.సెహ్వాగ్ మాట్లాడుతూ, "ఒకటి లేదా రెండు మంచి ఇన్నింగ్స్లు ఆడిన వెంటనే చాలా మంది ఆటగాళ్లు తాము స్టార్ అయినట్టు భావిస్తారు. ఆ మోజులో పడి వారు స్థిరపడిపోవడం లేదు. బాగా ఆడినప్పుడు ప్రశంసలు వస్తాయి, కానీ బాగా ఆడకపోతే విమర్శలు వస్తాయి. ఇవన్నీ తెలిసీ, ఏ ఆటగాడైనా మతి తప్పకూడదు," అని అన్నారు. ఆయన సూచన మేరకు, వైభవ్ ఐపీఎల్లో 20 సంవత్సరాలు ఆడాలనే లక్ష్యంతో ముందుకెళ్లాలని సూచించారు. విరాట్ కోహ్లీని ఉదాహరణగా చూపిస్తూ, "విరాట్ 19 ఏళ్ల వయసులో ఐపీఎల్ ఆడటం ప్రారంభించాడు. ఇప్పుడు అతను 18 సీజన్లు ఆడాడు. అదే తీరులో సూర్యవంశీ కూడా దృష్టిని నిలుపుకోవాలి. కానీ ఒక అరంగేట్ర ఇన్నింగ్స్‌తోనే సంతృప్తి చెందితే, అతన్ని వచ్చే ఏడాది మళ్లీ చూడకపోవచ్చు," అని సెహ్వాగ్ చక్కగా చెప్పారు. కేవలం ?30 లక్షల బేస్ ప్రైస్‌తో లిస్ట్ అయినప్పటికీ, రాజస్థాన్ రాయల్స్ అతనిని రూ.1.10 కోట్లకు కొనుగోలు చేసి ఆశలు పెట్టుకుంది. దీంతో అతను ఐపీఎల్ చరిత్రలో కోటీశ్వరుడైన అతి పిన్న వయస్కుడిగా గుర్తింపు పొందాడు. అయితే, ఈ పేరు నిలబడాలంటే స్థిరమైన ప్రదర్శనలు అవసరం. తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో 12 బంతుల్లో 16 పరుగులు చేసిన వైభవ్, విజయం అందుకోలేకపోయాడు. 11 పరుగుల తేడాతో జట్టు ఓడిపోయినప్పటికీ, అతని ఆటతీరు గురించి చర్చ సాగుతుంది. ఇలాంటి యువ ఆటగాళ్లు భారత క్రికెట్‌కు కొత్త ఆశలు నింపుతున్నప్పటికీ, సెహ్వాగ్ వంటి అనుభవజ్ఞుల సూచనలు వారి దారిలో వెలుగుతీగలాంటివి. అభిమానం, ఫేమ్‌ను తట్టుకోవడమే కాదు, దాన్ని నిలబెట్టుకునే లక్ష్యంతో ఆటగాళ్లు తమ ప్రయాణాన్ని కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# కొందరితో బంధానికి నిర్వచనం ఉండదు

## ● సమంతతో సినిమా చేస్తానన్న సుధా కొంగర

కొందరితో బంధం బలంగా ఉంటుందని..దానికి నిర్వచనం ఇవ్వలేమని ప్రముఖ నటి సమంత అన్నారు.ఒక్క అంశం ఆధారంగా కెరీర్‌ను నిర్ణయించలేమని సమంత అన్నారు. తాజాగా కోలీవుడ్‌లో నిర్వహించిన గోల్డెన్ క్వీన్ పురస్కారాల్లో సమంత గోల్డెన్ క్వీన్‌గా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే దర్శకుడు, నటుడు రాహుల్ రవీంద్రన్‌తో తన అనుబంధాన్ని పంచుకున్నారు. నాకు ఆరోగ్యం బాగాలేనప్పుడు రాహుల్ నావెంటే ఉన్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ నాతోనే ఉంటూ జాగ్రత్తగా చూసుకున్నాడు. మా అనుబంధానికి పేరు పెట్టలేను. నా స్నేహితుడు, సోదరుడు, కుటుంబ సభ్యుడు, రక్తసంబంధీకుడా అని చెప్పలేనని అన్నారు. అభిమానుల గురించి మాట్లాడుతూ.. ఇంతమంది అభిమానులను సొంతం చేసుకోవడం నా అదృష్టం. లక్‌తో పాటు-నేను పడిన కష్టమే ఈరోజు ఇంతమంది అభిమానానికి కారణం. దేవుడిచ్చిన వరంగా భావిస్తాను. మనం తీసుకునే ఒక్క నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకొని కెరీర్ ఎలా ఉంటు-ందో చెప్పలేం. ఒకవేళ ఎవరైనా అలా డిసైడ్ చేస్తే అది అబద్ధమే అవుతుంది. తెలిసి, తెలియక తీసుకున్న ఎన్నో నిర్ణయాలు కెరీర్‌పై ప్రభావం చూపుతాయని సమంత తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శకురాలు సుధ కొంగర మాట్లాడుతూ సమంతపై ప్రశంసల వర్షం కురిపించారు.సమంతకు నేను అభిమానిని. 5 సంవత్సరాలుగా ఆమెను దగ్గర నుంచి చూస్తున్నాను. ఆమె




బాధపడినప్పుడు నాకు కన్నీళ్లు వచ్చేవి. సమంతను చూసి ఎంతోమంది అమ్మాయిలు ధైర్యం తెచ్చుకోవాలి. ఆమెతో సినిమా తీయాలని రెండుసార్లు ప్రయత్నించాను. కానీ, కుదరలేదు. ఎప్పటికైనా సమంతతో కచ్చితంగా సినిమా తీస్తాను. ఆమె నటించిన 'ఊ అంటావా..' పాట నాకు చాలా ఇష్టం' అని చెప్పారు. ఈ మాటలకు సమంత స్పందిస్తూ.. తనకు యాక్షన్ ఫిల్మ్ చేయాలనుందని చెప్పారు. కచ్చితంగా యాక్షన్ ఫిల్మ్ చేద్దామని సుధ అన్నారు.

# హిట్-3 పెద్దలకు మాత్రమే




నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన సినిమా హిట్ 3. విడుదలకు సిద్ధంగా ఉంది. యంగ్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో నానిని ఇప్పటి వరకు చూడని కొత్త యాంగిల్‌లో చూడబోతున్నాం. ఆ మధ్య రిలీజ్ అయిన టీజర్ తో ఇటీవల రిలీజ్ అయిన ట్రైలర్ చుస్తే ఈసారి వైలెన్స్‌కే వణుకు పుట్టించేలా ఉన్నాడు నాని. దసరా, సరిపోదా శనివారం లాంటి మాస్ సినిమాలు చేసినప్పటికీ హిట్ 3తో ఊహించని ఊచకోతకు రెడీ అవుతున్నాడు నాని. కాగా హిట్ 3 వరల్డ్ వైడ్ గా మే 1న రిలీజ్ కానుంది. రిలీజ్ కు వారం మాత్రమే గడువు ఉన్న నేపథ్యంలో ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచారు మేకర్స్. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న హిట్ 3 కు సెన్సార్ సభ్యులు ఎ సర్టిఫికెట్ అందించారు. సినిమాలో హింస, రక్తపాతం, వైలెన్స్ ఎక్కువగా ఉందని 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసారు. 13 సంవత్సరాల కంటే తక్కవ వయసు ఉన్న వారికి అనుమతి లేదని చిన్న పిల్లలు ఈ సినిమాకు దూరంగా ఉండాలని సూచించింది. నాని స్వయంగా నటిస్తూ నిర్మిస్తున్న సినిమా కావడంతో ప్రమోషన్స్ ను భారీ ఎత్తున జెట్ స్పీడ్ లో చేస్తున్నాడు నాని. ఈ హిట్ సిరీస్ లోని తోలి రెండు బాగాలు హిట్ కావడంతో పాటు- నేచురల్ స్టార్ మోస్ట్ వాయిలెంట్ గా కనిపిస్తుండడం సినిమాకు గ్రాండ్ ఓపెనింగ్ తీసుకువచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ సినిమాపై ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టు-కున్నారు. మరి అంచనాలు హిట్ 3 ఏ మాత్రం అందుకుంటదో మరోక వారం రోజుల్లో తెలుస్తుంది.




# మరోమారు రజనీ సార్‌తో ఫహాద్ స్క్రీన్ షేర్

మలయాళ నటుడే అయినా సౌత్‌లో సూపర్బ్ పాపులారిటీ తెచ్చుకున్నాడు ఫహాద్ ఫాజిల్. 'పార్టీ లేదా పుష్పా' అనే డైలాగ్‌తో తెలుగులో తన ఇమేజ్‌ను మరింత పెంచుకున్నాడు. అలాగే పలువురు స్టార్ హీరోల చిత్రాల్లో నటించి తనదైన యాక్టింగ్‌తో మెస్మరైజ్ చేసిన ఫహాద్.. ఓ క్రేజీ కాంబోను రిపీట్ చేయబోతున్నాడట. ఇప్పటికే సూపర్ స్టార్ రజినీకాంత్ 'వేట్టయాన్'లో కీలక పాత్ర పోషించిన ఫహాద్.. మరోసారి రజినీతో స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నట్టు-తెలుస్తోంది. నెల్సన్ దిలీప్ కుమార్ రూపొందిస్తున్న 'జైలర్ 2'లో ఓ ఇంపార్టెంట్ రోల్ కోసం ఫహాద్‌ను సంప్రదించగా, తను గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది. త్వరలోనే ఈ క్రేజీ కాంబోపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. 'వేట్టయాన్'లో వీరిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకు హైలైట్‌గా నిలవగా, 'జైలర్ 2' చిత్రంపైనా అంచనాలు ఏర్పడ్డాయి. అలాగే 'జైలర్'లో అతిథి పాత్రలు పోషించిన మో హన్ లాల్, శివ రాజ్‌కుమార్‌లు ఇందులోనూ కొనసాగుతారా లేదా అనేది తెలియాల్సి ఉంది. సన్ పిక్చర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

# సారంగపాణి జాతకం బాగుంది !

యువ కథానాయకుడు ప్రియదర్శి వరుస సినిమాలతో మంచి ఫామ్‌లో ఉన్నారు. సున్నితమైన కథలు, స్వచ్ఛమైన హాస్యానికి పెట్టింది పేరు దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన కామెడీ ఎంటర్‌టైనర్ 'సారంగపాణి జాతకం'. కుటుంబం మొత్తాన్ని థియేటర్‌కి కదిలించేంతగా నవ్వులు ఇందులో పండాయని అంటున్నారు. సారంగపాణి (ప్రియదర్శి) హ్యుందాయ్ కార్ల కంపెనీలో ఓ సేల్స్‌మేన్. రెండేళ్లుగా బెస్ట్ సేల్స్‌మెన్‌గా కొనసాగుతుంటాడు. అదే కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తుంటుంది మైథిలీ (రూప కొడువాయూర్). ఆమె ప్రేమలో ఉన్న సారంగకి చిన్నప్పటి నుంచీ జాతకాలపై నమ్మకం. ఆ రోజు కూడా అద్భుతమైన రోజు అని తెలిశాకే మైథిలీకి తన ప్రేమ విషయం చెప్పాలని ఆఫీస్‌కి బయల్దేరతాడు. మైథిలీయేమో నమ్మకాల్ని పట్టించుకోని ఆధునిక భావాలున్న ఓ యువతి. సారంగ తాను ప్రేమిస్తున్న సంగతిని చెప్పేలోపే మైథిలీ తన మనసులో మాటని చెబుతుంది. దాంతో ఆ ఇద్దరి ప్రేమకథ సుఖాంతమవుతుంది. ఇద్దరికీ వివాహం కూడా నిశ్చయమవుతుంది. ఇంతలో ఓ రోజు పబ్‌లో హస్త సాముద్రికుడైన జిగేశ్వరానంద (అవసరాల శ్రీనివాస్)ని కలుస్తాడు సారంగ. చేయి చూసి భవిష్యత్తులో ఓ మర్డర్ చేస్తావని చెబుతాడు. అసలే జాతకాల్ని అతిగా నమ్మే సారంగ... మర్డర్ భయంతో తన పెళ్లిని వాయిదా వేసుకుంటాడు. జాతకంలో ఎలాగూ ఓ మర్డర్ చేస్తానని ఉంది కాబట్టి... పెళ్లికి ముందే ఆ పనిని పూర్తి చేస్తే తర్వాత తన వైవాహిక జీవితానికి ఏ సమస్యలు రావు కదాని ఓ నిర్ణయానికొస్తాడు. తన చిన్ననాటి మిత్రుడు, తనతోపాటే పనిచేసే చందు (వెన్నెల కిశోర్)తో కలిసి మర్డర్‌కి వ్యూహం పన్నుతారు.




వీళ్లు హత్య చేయాలనుకున్న అహోబిల రావు (తనికెళ్ళ భరణి) ఎవరు? అతన్ని హత్య చేశారా లేదా? తదితర విషయాలు సినిమా కథలో భాగంగా వచ్చేవి. కథతో నవ్వించే సినిమాలు తెలుగులో వచ్చి చాలా కాలమైంది. కామెడీ అంటే లాజిక్ లేని సన్నివేశాలు, ద్వంద్వార్థాలతో కూడిన సంభాషణలేనేమో.. అలా కాకుండా ప్రేక్షకుల్ని నవ్వించడం కష్టమేమో అన్నట్టుగా ఈ మధ్య సినిమాలు వస్తున్నాయి. అందుకు భిన్నంగా కథ నుంచే స్వచ్ఛమైన వినోదం పుట్టించే ప్రయత్నం చేశారు. ఇందులోనూ క్రేజీగా వ్యవహరించే పాత్రలు, సిల్లీగా అనిపించే సన్నివేశాలు ఉన్నా అవన్నీ కథలో భాగంగానే వస్తుంటాయి. అతిగా నమ్మడంతో ఎన్ని అనర్థాలో చెప్పే ఈ కథకి దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి మార్క్ రచన ప్రధానబలం. నేపథ్యం కొత్తదేమీ కాకపోయినా, కథ, కథనాలు ఊహకందినా సినిమాలో హాస్యంపాళ్లు మాత్రం ఎక్కడా తగ్గవు.

శ్రీనివాస్ అవసరాల రాకతో సినిమా గమనం మారిపోతుంది. జాతకంలో ఉన్న మర్డర్‌ని పెళ్లికి ముందే చేయాలని ప్రియదర్శి, వెన్నెల కిశోర్ ఓ నిర్ణయానికి వచ్చే సన్నివేశాల నుంచి థియేటర్‌లో అసలు సిసలు సందడి మొదలవుతుంది. అక్కడి నుంచి వీళ్లు హత్య చేసేందుకు ఎంచుకునే వ్యక్తులు, అక్కడ వ్యూహాల్ని అమలు చేసేందుకు పడే పాట్లు-, ఆ సందర్భంలో పండే హాస్యం సినిమాకి హైలైట్. ముఖ్యంగా బామ్మ ఎపిసోడ్ ఆకట్టుకుంటుంది. ద్వితీయార్ధంలో హీరోహీరోయిన్ల మధ్య దూరం పెంచి, ఆ నేపథ్యంలో సంఘర్షణని ఆవిష్కరిస్తారేమో అని ఆశించగా, దర్శకుడు మళ్లీ కామెడీ కోణంలోనే కథని మలుపు తిప్పాడు. ప్రియదర్శి, వెన్నెల కిశోర్‌కి వైవా హర్షతోపాటు- మరికొన్ని కొత్త పాత్రలు తోడవడంతో మరిన్ని నవ్వులు పండుతాయి. కథ విశాఖపట్నంలోని హోటల్‌కి చేరాక సన్నివేశాలన్నీ అక్కడక్కడే తిరుగుతుంటాయి. పాత్రలన్నింటినీ ఒక చోటకి చేర్చి నవ్వులు రాబట్టడం, కథని ముగించిన తీరు బాగుంది. దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి తెలుగుదనానికి పెద్దపీట వేస్తారు. ఇందులో అచ్చ తెలుగు సంభాషణలు, ప్రాసలు, పదప్రయోగాలు చాలానే ఉన్నాయి. అదే సమయంలో ఆంగ్ల సంభాషణలు కూడా ఎక్కువగా వినిపిస్తాయి. కొన్నైతే సోషల్ మీడియాని బాగా అనుసరించేవాళ్లకి మాత్రమే అర్థమయ్యేలా ఉంటాయి. ఎక్కడా అసభ్యకరమైన సన్నివేశాలు ఉండవు.

# సూర్యతో మరోమారు జతకట్టబోతున్న కీర్తి

కీర్తి సురేష్..పేరు చెబితే మహానటి సినిమానే గుర్తుకు వస్తుంది. మూవీలో సావిత్రిగా నటించి అందరి మన్ననలు అందుకుంది. ఇక కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. అప్పట్లో కీర్తి సురేష్‌ని వరుస హిట్స్ పలకరించిన ఇప్పుడు మాత్రం హిట్ దొరకడం కష్టంగా మారింది. గత కొంత కాలంగా టాలీవుడ్‌లో కూడా అవకాశాలు దక్కించుకోలేకపోతుంది. టాలీవుడ్ సినిమాలకు దూరంగా ఉంటు-న్న ఈ ముద్దుగుమ్మ.. కోలీవుడ్, బాలీవుడ్ లో మాత్రం పలు సినిమాలో నటిస్తూ బిజీ బిజీగా గడుపుతుంది. మొదట్లో పద్దతిగా ఉన్న కీర్తి సురేష్ ఇటీవల గ్లామర్ డోస్ కూడా పెంచింది. పెళ్లయిన తర్వాత అమ్మడు గ్లామర్ షోలకు దూరంగా ఉంటుందని అంతా అనుకున్నారు దీనికి భిన్నంగా ముందుకంటే మరింతగా గ్లామర్ షోలు చేస్తూ రెచ్చిపోతుంది. గత సంవత్సరం అట్లీ- నిర్మాణంలో విడుదలైన బేబీ జాన్ చిత్రం ద్వారా హిందీలోకి అడుగుపెట్టింది కీర్తి సురేష్. ఆ చిత్రంతో కీర్తి బాలీవుడ్‌లో సత్తా చాటాలని అనుకుంది. కాని మూవీ పరాజయం చెందడంతో తిరిగి దక్షిణాది సినిమాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకుందిట. రీసెంట్ గా కీర్తి సురేష్ మరో జాక్‌పాట్ కొట్టినట్టు తెలుస్తోందిసార్, లక్కీ బాస్కర్ వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందనున్న చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించనున్నారట. సూర్యా 46వ సినిమాగా ఈ చిత్రం రూపొందుతుండగా, ప్రస్తుతం ఈసినిమాకు సబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ నడుస్తోంది. 7 ఏళ్ల క్రితం సూర్య, కీర్తి సురేష్ కాంబినేషన్ లో గతంలో ఒక సినిమా వచ్చింది. విగ్నేష్ శివన్ దర్శకత్వంలో వచ్చిన ఓ సినిమాలో వీరిద్దరు జంటగా నటించారు. కాని ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమా వచ్చిన దాదాపు 7 సంవత్సరాల విరామం తర్వాత మళ్ళీ సూర్యతో కలిసి నటిస్తుంది. మరి ఈ చిత్రంతో అయిన అమ్మడి ఫేట్ మారుతుందా చూడాలి.



# అల్లు అర్జున్- అట్లీ మూవీలో హీరోయిన్ ఫిక్స్.. భలే ఛాన్స్ కొట్టేసిందిగా..!



అల్లు అర్జున్ సినిమాలంటే జనాలలో ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. బన్నీ నటించిన పుష్ప2 చిత్రం బాక్సాఫీస్ దగ్గర భారీ హిట్ కొట్టింది. ఈ చిత్రం ఏకంగా రూ.1800కోట్లు వసూలు చేసింది. దాదాపు -బాహుబలి 2- రికార్డులను బ్రేక్ చేసింది. క్రియేటివ్ జీనియస్ సుకుమార్‌తో కలిసి సంచలనాలకి తెర లేపిన బన్నీ ఇప్పుడు మరో భారీ సినిమాతో రాబోతున్నారు. కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం సైన్స్ ఫిక్షన్‌గా, ఇండియాలో ఇప్పటి వరకు రాని జోనర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతుంది. మూవీకి సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయి.ఇటీవల ముంబై బాంద్రాలోని మోహబూబా స్టూడియోస్ లో అల్లు అర్జున్ లుక్ టెస్ట్, కాన్సెప్ట్ ఫొటో షూట్ జరిగినట్లు సమాచారం. బన్నీ పాత్ర కోసం డైరెక్టర్ అట్లీ డిఫరెంట్ లుక్స్ ట్రై చేస్తున్నట్టు తెలుస్తుంది. రగ్గడ్ నుంచి స్టైలిష్ వరకు ఇలా చాలా ట్రై చేసిన అట్లీ చిత్రంలో అల్లు అర్జున్ ని ఓ భిన్నమైన ఇమేజ్ తో పరిచయం చేయాలని అనుకుంటున్నారట అట్లీ. అంతా అనుకున్నట్లు జరిగితే జూన్ చివరి వరకు చిత్రీకరణ ప్రారంభం కానుందని తెలుస్తుంది. సినిమా తారాగణానికి సంబంధించిన విషయాలను త్వరలోనే వెల్లడించనున్నారు. సన్ పిక్చర్స్ భారీ బడ్జెట్ తో ఈ మూవీని నిర్మిస్తోంది. ఇందులో కథానాయికగా మృణాల్ ఠాకూర్‌ని పరిశీలిస్తున్నట్టు తెలుస్తుంది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656